# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 10, జూలై 2025 | 16 పేజీలు


### ఉన్నత లక్ష్యాలను సాధించడానికి

# పేదరికం అడ్డు కాదు..



- మంత్రి సీతక్క, ఇన్ఫోసిస్ సంస్థ ద్వారా 10 కంప్యూటర్ల అందజేత
- విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే సాంకేతిక పరిజ్ఞానం పై పట్టు సాధించాలి
- ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని సూచన



ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త

ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇన్ఫోసిస్ సంస్థ చే ఏర్పాటు చేసిన కంప్యూటర్ల ల్యాబ్ ను బుధవారం మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్‌లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధన దిశగా ముందుకు సాగాలని అన్నారు.తాను కూడా ప్రాథమిక, ఉన్నత విద్య జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ములుగు యందు చదువుకున్నానని ఆ రోజుల్లో ఎస్టీ హాస్టల్ లో ఉండి, పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చేవారని చదువుపై ఉన్న ఆసక్తితో తాను పి హెచ్ డి పూర్తి చేశానని, ఉన్నత లక్ష్యాలను సాధించడానికి పేదరికం అడ్డు కాదని విద్యార్థులు గుర్తించాలని అన్నారు.

# సమ్మె సక్సెస్

2 లో..

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కార్మిక లోకం కదం తొక్కింది. కేంద్ర ప్రభుత్వము తీసుకువచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాలలో భారీ ర్యాలీలు నిర్వహించారు. ధర్నాలు, రాస్తారోకోలు చేస్తూ నినాదాలతో నినందించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి , సమస్యల సాధనకు సమరశీల పోరాటాలు చేపట్టాలని, ఐక్యతతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని, నల్ల చట్టాలు రద్దు చేసేంతవరకు పోరాటాలు సాగించి కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిపించాలని నినాదాలు చేస్తూ ర్యాలీలు నిర్వహించారు. వీధులన్నీ కార్మిక లోకంతో నిండిపోయాయి. వీధులన్నీ ఎరుపు భయంగా మారాయి. ఎక్కడ చూసినా ట్రేడ్ యూనియన్ల జెండాలు దర్శనమిచ్చాయి.

- నల్ల చట్టాల రద్దుకు ఉమ్మడి జిల్లాలో భారీ ర్యాలీలు
- కార్మిక చట్టాలు కాపాడుకునేందుకు పోరాటాలు
- కనుమరుగవుతున్న కార్మిక ప్రయోజనాలు
- సమస్యలపై గళం విప్పిన ట్రేడ్ యూనియన్ల నాయకులు






# సార్వత్రిక సమ్మె సక్సెస్

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కార్మిక లోకం కదం తొక్కింది. కేంద్ర ప్రభుత్వము తీసుకువచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాలలో భారీ ర్యాలీలు నిర్వహించారు. ధర్నాలు, రాస్తారోకోలు చేస్తూ నినాదాలతో నినందించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి , సమస్యల సాధనకు సమరశీల పోరాటాలు చేపట్టాలని, ఐక్యతతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని, నల్ల చట్టాలు రద్దు చేసేంతవరకు పోరాటాలు సాగించి కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిపించాలని నినాదాలు చేస్తూ ర్యాలీలు నిర్వహించారు. వీధులన్నీ కార్మిక లోకంతో నిండిపోయాయి. వీధులన్నీ ఎరుపు భయంగా మారాయి. ఎక్కడ చూసినా ట్రేడ్ యూనియన్ల జెండాలు దర్శనమిచ్చాయి. 139 సంవత్సరాల క్రితం కార్మికులు ప్రాణ త్యాగాలు చేసి ఎనిమిది గంటల పని దినాలను సహకారం చేసుకున్నారు. సుదీర్ఘ పోరాట ఫలితంగా సాధించుకున్న ప్రయోజనాలు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలతో, చట్టాల కారణంగా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడడంతో ట్రేడ్ యూనియన్లు సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చి విజయవంతం చేశాయి. అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను కుదించి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వము తీసుకొచ్చింది. ఈ కోడ్ ల అమలు ఆయా రాష్ట్రాల ఇష్టానికి వదిలేసి గెజిట్ విడుదల చేశారు. 2024లో జరిగిన ఎన్నికల తర్వాత బిజెపి కూటమి ప్రభుత్వాలు కొత్తగా కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తున్నాయి. ఈ క్రమంలో 10 నుంచి 12 గంటల పని దినాలు అమలు జరిపేందుకు పలు రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదం తెలిపాయి. దీంతో కార్మికులపై మూడు నుంచి నాలుగు గంటలు అదనపు పని భారము పడుతుంది. మహిళలు 12 గంటల పాటు రోజు పనిచేయాలంటే ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడుతుంది.

తెలుగు రాష్ట్రాల్లో కూడా అధిక పని గంటలు అమలు చేసేందుకు ప్రభుత్వాలు ఉత్తర్వులు జారీ చేశాయి. దీని ప్రకారం వాణిజ్య సంస్థల కార్మికులు ఉద్యోగులు రోజుకు 10 గంటలు పని చేయాలి. వారానికి 48 గంటలకంటే ఎక్కువ పని చేయడానికి వీలులేదని పనిచేస్తే ఓవర్ టైం వేతనాలు చెల్లించాలని కార్మిక శాఖ ఉత్తర్వుల్లో ఉంది. ఈ ఉత్తర్వుల ప్రకారము పనిచేయకపోతే పనుల నుంచి తొలగిస్తారు. యాజమాన్యాలు అధిక లాభాలు పొందేందుకు కార్మికులు ఉద్యోగులను ఓవర్ టైం చేయాలని ఒత్తిడి చేసేలా నూతన లేబర్ కోడులు దోహదపడుతున్నాయి. ఈ క్రమంలోనే నల్ల చట్టాల రద్దుకుగాను కార్మికుల లోకం దేశవ్యాప్తంగా కధం తొక్కింది. సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడంతో బుధవారము ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. సిపిఎం, సిపిఐ, టి ఎన్ టి యు సి, సిఐటియు, తదితర రాజకీయ పక్షాలు, కార్మిక సంఘాలు ఐక్యంగా సమ్మెలో పాల్గొని ర్యాలీలు, ధర్నా, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, అప్రెంటిస్, థర్డ్ పార్టీ ట్రైనీలుగా పనిచేస్తున్న కార్మికుల సర్వీసును క్రమబద్ధీకరించాలని కోరారు. కనీస వేతనము నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికులందరికీ నెలకు కనీస పెన్షన్ 9000 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని అన్నారు. ఎన్పీఎస్, యు పి ఎస్ ను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలన్నారు. స్కీం వర్కర్స్‌కి కనీస వేతనము ఐ ఎస్ ఐ, పి ఎఫ్, గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర చట్టం

## కదం తొక్కిన కార్మిక లోకం

## నల్ల చట్టాల రద్దుకు ఉమ్మడి జిల్లాలో భారీ ర్యాలీలు

## కార్మిక చట్టాలు కాపాడుకునేందుకు పోరాటాలు

## కనుమరుగవుతున్న కార్మిక ప్రయోజనాలు

## ఉపాధి హామీ చట్టానికి తూట్లు

## ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ కుదింపు

## సమస్యలపై గళం విప్పిన ట్రేడ్ యూనియన్ల నాయకులు

చేయాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరింప చేసేలా చూడాలని సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని, రోజుకు 600 రూపాయలు వేతనం చెల్లించాలన్నారు. నాలుగు లేబర్ కోడెలను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలన్నారు. కార్మికుల డిమాండ్స్ పరిష్కరించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ సమ్మెలో ఏఐటియుసి, ఐఎఫ్టియు, టిఆర్ఎస్కెవి సంఘాలు కూడా పాల్గొన్నాయి. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎన్నో పోరాటాలు చేసినట్లు కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో కార్మికులు ఎంతోమంది చనిపోయారన్నారు. జీవో నెంబర్ 252 ను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఈ చట్టాలతో కొంతమంది కంటే తక్కువ మంది కార్మికులు పనిచేస్తున్న సంస్థల నుండి తొలగించడం యాజమాన్యాలకు సులభం అవుతుంది అన్నారు. పదిమంది కంటే తక్కువ కార్మికులు పనిచేసే కంపెనీలలో వృత్తిపరమైన భద్రత ఆరోగ్య సంక్షేమము తదితర హక్కులను కోల్పోతామని కేంద్ర ప్రభుత్వ పరిధిలో పనిచేస్తున్న సుమారు కోటి మంది కార్మికులు ఈ కోడుల కారణంగా నష్టపోతున్నట్లు కార్మిక సంఘాల నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో కూడా కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగాలను చేస్తున్నారు. ఏళ్ల తరబడి పనిచేస్తూ తక్కువ వేతనాలను తీసుకుంటున్నారు. లేబర్ కోడు ల కారణంగా వారు కూడా నష్టపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. బిజెపి అధికారంలో లేని రాష్ట్రాలలో ప్రభుత్వాలను ఇబ్బందులు పెట్టే చర్యలకు కేంద్ర ప్రభుత్వము పాల్పడుతుందని దుయ్యబట్టారు. నిరంకుశ విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కార్మిక నాయకులు అన్నారు. దేశ ప్రజల, కార్మికుల భవిష్యత్తును కార్పొరేటర్లకు తాకట్టుపెట్టే పాలనను సాగిస్తున్నందున అందుకు వ్యతిరేకంగా అంతా ఐక్యంగా ఉద్యమించాలన్నారు.

ఈ నేపథ్యంలోనే బుధవారము వామపక్షాల పార్టీల నాయకులు, ప్రజాతంత్ర, సెక్యులర్ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొని విజయవంతం చేశారు. ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న కార్మికుల కృషి ఫలితంగానే యాజమాన్యాలు లాభాలు గడిస్తున్నాయి. ధనవంతులుగా ఎదుగుతున్నారు. పరిశ్రమలు, వివిధ ఉత్పత్తులకు సంబంధించిన ప్రైవేట్ సంస్థలు పెద్ద మొత్తంలో ఉత్పత్తులు సాధిస్తూ లాభాలు గడిస్తున్నాయి. ఈ క్రమంలోనే సదరు సంస్థలకు మంచి పేరు వస్తుంది. దీని వెనక లక్షలాదిమంది కార్మికులు చేసిన కృషి అని చెప్పక తప్పదు. అలాంటి కార్మికుల హక్కులను కాలరాస్తూ నల్ల చట్టాలను అమలు చేస్తూ కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు సాగించేందుకు వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు పక్కా కార్యాచరణతో ముందుకు సాగుతున్నాయి.



### ఉన్నత లక్ష్యాలను సాధించడానికి

# పేదరికం అడ్డు కాదు..

## మంత్రి సీతక్క, ఇన్ఫోసిస్ సంస్థ ద్వారా

## 10 కంప్యూటర్ల అందజేత

## విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే సాంకేతిక

## పరిజ్ఞానం పై పట్టు సాధించాలి

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని సూచన

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త

ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇన్ఫోసిస్ సంస్థ చే ఏర్పాటు చేసిన కంప్యూటర్ల ల్యాబ్ ను బుధవారం మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్‌లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధన దిశగా ముందుకు సాగాలని అన్నారు.తాను కూడా ప్రాథమిక, ఉన్నత విద్య జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ములుగు యందు చదువుకున్నానని ఆ రోజుల్లో ఎస్టీ హాస్టల్ లో ఉండి, పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చేవారని చదువుపై ఉన్న ఆసక్తితో తాను పి హెచ్ డి పూర్తి చేశానని, ఉన్నత లక్ష్యాలను సాధించడానికి పేదరికం అడ్డు కాదని విద్యార్థులు గుర్తించాలని అన్నారు. అత్యంత పేద కుటుంబం నుండి వచ్చిన తాను ఎన్నో ఆటంకాలను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించానని రాజకీయ రంగంలో రాణిస్తున్నా నంటే తను అభ్యసించిన చదువు ఉన్నత విద్యా తనకు ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు. చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత సహాయం చేయాలని ఉద్దేశంతో ఇన్ఫోసిస్ సంస్థ ద్వారా 10 కంప్యూటర్లను అందజేయడం జరిగిందని విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే సాంకేతిక విద్యను పెంపొందించుకొని ఉత్తమ లక్ష్యం దిశగా ముందుకు సాగాలని మంత్రి తెలిపారు.అనంతరం పాఠశాలలో ఆరు లక్షల నిధులతో మూడు టాయిలెట్ బ్లాకుల నిర్మాణ పనులను మంత్రి సీతక్క, కలెక్టర్ తో కలసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.చంద్రకళ, సెక్టోరల్ అధికారులు అర్షం రాజు,గ్యాదరి.రమాదేవి,గుల్లపల్లి సాంబయ్య, డి ఎస్ ఓ జయదేవ్, మండల విద్యాశాఖ అధికారి వజ్జ. తిరుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్ల కు క్యాలెండర్ రూపొందించాలి.. తపస్..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లకు శాశ్వత ప్రాతిపదికను ఒక క్యాలెండర్ రూపొందించి ఏటా బదిలీలో ప్రమోషన్లు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర సహాధ్యక్షుడు అయిల్నేని నరేందర్ రావు జిల్లా అధ్యక్షులు బోనగిరి దేవయ్య లు పేర్కొన్నారు..బుధవారం పట్టణములోని పలు పాఠశాలల్లో తపస్ సభ్యత్వాన్ని నమోదు ప్రారంభించి మాట్లాడారు. ఇటీవల రిటైర్మెంట్లు ప్రారంభమైన నేపథ్యంలో వందలాదిగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ అవుతున్నాయని పాఠశాలల్లో బోధనకు ఆటంకం కలగకుండా ప్రతి ఏటా బదిలీలు ప్రమోషన్లు నిర్వహించడానికి వేసవి సెలవులలో పూర్తి చేసేలా ఒక క్యాలెండర్ను ఏర్పాటు చేయాలని వారు వివరించారు.. అవసరమైతే నెలవారి ప్రమోషన్లు ఇవ్వాలని సూచించారు. దీనివల్ల పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత సులభంగా తీరుతుందని వారన్నారు. ఈ విషయమై విద్యాశాఖ అధికారులు నిర్ణయం తీసుకోవాలని వారి విజ్ఞప్తి చేశారు.. ప్రస్తుతం రాష్ట్రంలో వెంటనే ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీలు చేపట్టాలని ప్రమోషన్ల ద్వారా ఖాళీ అయిన పోస్టులకు డీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి సురేందర్ పట్టణ ప్రధాన కార్యదర్శి కట్టా రామకృష్ణ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు..



## కార్మిక వ్యతిరేక విధానాల పట్ల నిరసన

చెన్నారావుపేట, జూలై 9, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక సంఘం నాయకులు, కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగో చెన్నారావుపేట మండల కేంద్రంలో సిఐటియు, ఏఐటియుసి కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేంద్రానికి వ్యతిరేకంగా నిరసన కొనసాగించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పరికి మధూకర్, మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డిలు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకే కేంద్రం పనిచేస్తుందన్నారు. సమాన పనికి సమాన వేతనం అందిస్తూ కార్మికుల సంక్షేమానికి పాటుపడాలన్నారు. ఇప్పటికైనా కేంద్రం తమ మొండి విధానాన్ని వీడి కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఎర్రబోయిన సాంబయ్య, గర్నెపల్లి రాజు, అరిగెల రాజు, దూరబోయిన ఫణి, బాపట్ల వీరస్వామి, పులి రవీందర్, గట్టు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి వేడుకలు

చెన్నారావుపేట, జూలై 9, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఇందిరా మహిళా శక్తి వేడుకలు నిర్వహించారు. డీఆర్డీవో కౌసల్య దేవి ఆదేశాల మేరకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పరపల్లి, కోనాపురం, లింగాపురం, చెన్నారావుపేట, తిమ్మరాయినిపహాడ్, అక్కల్‌చెడ, బోజెర్వు, పాపయ్యపేట, ఎల్లాయిగూడెం, జల్లి, లింగగిరి, అమీనాబాద్, ఖాదర్‌పేట గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. పలువురు మహిళా సంఘ సభ్యులకు సన్మానం నిర్వహించారు. కాగా ఇందులో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శంకర్, ఏపిఎం ముక్కెర ఈశ్వర్, బ్యాంకు లింకేజి ఏపిఎం ప్రేమ్‌రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు బ్యాంకులు అందించే వడ్డీ లేని రుణాలను మహిళలు వినియోగించుకోవాలన్నారు. అంతేగాక ప్రమాద బీమా పది లక్షల వరకు ఉందన్నారు. వమిళలంతా ఆర్థిక ప్రగతిని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి కోఆర్డినేటర్లు శ్రీలత, సుజాత, కట్టయ్య, మంజుల, మాణిక్యంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు

నర్సంపేట, జూలై 9, ప్రభాతవార్త

మంత్రి ధనసరి సీతక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.బుధవారం నర్సంపేట పట్టణంలో అంబేద్కర్ సెంటర్ కూడలి యందు జనగాం లక్ష్మణ్ ఆధ్వర్యంలో మన ప్రియతమ నాయకురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన్యంపులి అడవి తల్లి ముద్దుబిడ్డ ఆదివాసుల ఆడబిడ్డ మన అందరి అక్క సీతక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి సీతక్క ఆరోగ్య సుఖ సంతోషంగా ఉండాలని ప్రజాసేవకు అంకితమై కలకాలాలు సేవ చేయాలని వారు ప్రత్యేకంగా కోరారు.ఈ కార్యక్రమంలో జనగాం లక్ష్మణ్, వాసం కుమారస్వామి, మంచా లక్ష్మీనారాయణ, హైమ, ఇర్ప పుల్లమ్మ, పోడెం రాణి, మల్లెల రజిత, చాట్ల నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## సబ్సిడిపై వరి విత్తనాలు

చెన్నారావుపేట, జూలై 9, ప్రభాతవార్త

సబ్సిడిపై వరి విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయ అధికారి గోపాల్‌రెడ్డి తెలిపారు. ఆర్ఎన్ఆర్ 15048 25 కేజీల బ్యాగుకు రూ.1165 ఉండగా సబ్సిడీ పోను 665 చెల్లించాలన్నారు. అలాగే కేఎన్ఎం 1638 వరి రకం 25 కేజీలకు 1075 ఉండగా సబ్సిడీ పోను 575 చెల్లించాలన్నారు. చెన్నారావుపేట రైతు వేదికలో రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకురావాలన్నారు.

## విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృతి

దుగ్గొండి, జూలై 9, ప్రభాతవార్త



విద్యుత్ షాక్‌తో దుక్కిటెద్దు మృతిచెందిన సంఘటన మండలంలోని బిక్కాజిపల్లి గ్రామంలో బుధవారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన మేర్గు కట్టమల్లు అనే రైతు తన వ్యవసాయ భూమిలో పనిచేసుకొని ముగించుకొని ఇంటికి వస్తున్న క్రమంలో జేవైరు దుక్కిటెద్దుకు తగిలి అక్కడికక్కడే మృతిచెందిదన్నారు. దీంతో రైతుకు 70వేల ఆర్థిక నష్టం జరిగిందన్నారు. రైతు కుటుంబానికి నష్టపరిహారం అందేవిధంగా ప్రభుత్వం చేయాలని కోరారు.

## గవర్నర్ చేతుల మీదుగా లక్ష్మణ్‌కు డాక్టరేట్

దుగ్గొండి, జూలై 9, ప్రభాతవార్త



కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవ వేడుకల్లో మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన రాస లక్ష్మణ్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా న్యాయ శాస్త్ర విభాగంలో డాక్టరేట్ డిగ్రీని ఇచ్చారు. తొగర్రాయికి చెందిన లక్ష్మణ్ గ్రామీణ ప్రాంతంలో విద్యాభ్యాసం చేసి కాకతీయ యూనివర్సిటీలో ఎంఏ న్యాయ విద్య పూర్తి చేశాడు. ఇటీవల హన్మకొండ కోర్టులో అడ్వకేట్‌గా ప్రాక్టీస్ చేస్తూ ఎల్ఎల్ఎమ్ కోర్సు పూర్తి చేశారు. యూనివర్సిటీ ప్రకటించిన న్యాయ విద్యలో డాక్టరేట్ డిగ్రీ పొంది గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. యూనివర్సిటీలోని లా కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ పట్టా తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా తొగర్రాయి గ్రామంలోని పలువురు ప్రజాప్రతినిధులు, బంధువులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

దుగ్గొండి, జూలై 9, ప్రభాతవార్త



మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డీఆర్డీఏ డీపీఎం రేవతి అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో బుధవారం ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ముందుగా తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో పాటల ద్వారా సంక్షేమ పథకాలు అవగాహన కల్పించారు. ప్రతి మహిళా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని వ్యాపార వేత్తగా ఎదిగి లాభాలను సంపాదించుకోవాలన్నారు. బ్యాంకు ద్వారా తీసుకొన్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి మహిళా సంఘంలో సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాజ్‌కుమార్, సీసీ పద్మ, వీవోలు కవిత, రజిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, జూలై 9, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల కేంద్రంలో మృతుని కుటుంబానికి దాతలు అండగా నిలిచారు. గ్రామంలోని కొసవాడకు చెందిన ఆటో డ్రైవర్ కందికొండ రాజు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. మృతుని సోదరి స్నేహితులు ఈ ఘటన పట్ల విచారం వ్యక్తం చేశారు. తమవంతు సహాయంగా వారి కుటుంబానికి రూ. 10వేలతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో లావుడ్య నవీన్, లావుడ్య రాజు, జిడ్డి నవీన్, సిహెచ్ సతీష్, సిహెచ్ గణేష్, అక్రమ్, అజయ్, కార్తిక్, ప్రశాంత్, వెన్నెల, అనూష, శిరీష, సాయిరామ్, నవీన్ తదితరులు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## రైతన్నకు అందుబాటులో సబ్సిడీ విత్తనాల బస్తాలు

-వ్యవసాయ అధికారి బి.రజిత

నల్లబెల్లి, జూలై 9, ప్రభాతవార్త



రాబోయే వరినాట్ల సీజన్లో భాగంగా ఆర్ఎన్ఆర్ 15048 రకం సబ్సిడీ వద్ద విత్తనాల బస్తాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి బి.రజిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీతో కూడిన ఆర్ఎన్ఆర్ రకం 25 కిలోల వద్ద బస్తాలు రూ.670 లకే సబ్సిడీతో ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని అన్నదాతలు సద్వినియోగపరుచుకోవాలని ఆమె కోరారు. మండలంలోని శనిగరం మన ఆగ్రోస్ సెంటర్లో అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో కందుల బస్తాలు నాలుగు కేజీలవి 100 శాతం సబ్సిడీతో అన్నదాతలకు ఇచ్చేందుకు పది బస్తాలు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. అన్నదాతలు 7013646494 అను నెంబర్లు సంప్రదించాలని ఆమె కోరారు.

## జాతీయ సేవా పథకంలో భాగంగా ఉచిత పశువైద్య చికిత్స శిబిరం

నెక్కొండ, జూలై 9, ప్రభాతవార్త



మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో మామునూరు వరంగల్‌లోని పశువైద్య కళాశాల అధ్యాపకులు, విద్యార్థులచే జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలు పశుపాలకులు పాల్గొన్నారు. సుమారు 75 గేదెలు, ఆవులు, 150 మేకలు, 5 కుక్కలకు నట్టల మందులు వేశారు. ఈ సందర్భంగా వారు పలు సూచనలు చేశారు. ఈ శిబరంలో డా.ఎం శ్రీనివాస్‌రెడ్డి, డా.పి.శ్రీనివాస్, డా.మమత, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ నెక్కొండ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.ఎస్.వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలి

బయ్యారం,జూలై9,ప్రభాతవార్త:

కేంద్రప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం బయ్యారం మండలకేంద్రంలో గాంధీ సెంటర్ నుండి మెయిన్ రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించి రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయా సంఘాల నాయకులు సూర్యం, వెంకన్న, శ్రీను, వీరభద్రం, మధార్లు మాట్లాడుతూ లేబర్‌కోడ్‌లను రద్దుచేస్తూ కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండ రాజయ్య, బండారు ఐలయ్య, జగ్గన్న, లచ్చయ్య, మధు, మోహన్, వీరభద్రం, బిక్షం, వెంకన్న, ధనుంజయ, పూర్ణ, లతీఫ్, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.






# బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ

*కాటారం, జూలై 9, ప్రభాతవార్త*

కాటారం మండలంలో పర్యటించి పలు కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ బుధవారం పరామర్శించారు... పరికిపల్లి గ్రామంలో అనారోగ్యం తో బాధపడుతున్న కుమ్మరి సారయ్యని, కాటారం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ముసపురి ఐలయ్యని, కాటారం గ్రామంలో అనారోగ్యం తో బాధపడుతున్న పాడి రాజబాపుని, అంకుషాపూర్ గ్రామంలో సోదారి మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా, కొత్తపల్లి గ్రామంలో బొగిరి గంగు మల్లక్క మృతి చెందగా వారి కుటుంబ సభ్యులనీ



పరామర్శించారు. పరామర్శలో బిఆర్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ ఎస్ కాటారం మండల ఇంచార్జ జోడు శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు, మాజీ ఎంపిటిసి తోట జనార్దన్, పంతకాని సడవలి, జక్కు శ్రవణ్, వంగల రాజేంద్రచారి , ముల్కలపల్లి శ్రీలక్ష్మి ్మ చౌదరి, ఉప్పు సంతోష్, తొంబర్ల రమణ , రత్న రమేష్ రెడ్డి, కొండపర్తి రమేష్, గుండ్లపల్లి అశోక్, మానేం రాజబాపు, ముంత బాపు, దుర్గం రాజేష్, కొండా తిరుపతి, కూర దేవేందర్, కాసార్ల మల్లేష్, సోదారి దుర్గయ్య, ఆడెపు రమేష్, కొమ్మ దేవేందర్, మోత్కూ రమేష్, అయిలి లడ్డు, ముక్కెర సంపత్, కటుకు శ్రీనివాస్, పెద్ది లక్మయ్య, తాటి రాజకుమార్, అజిమిరా దేవనాయక్, బోగిరి శివాజీ, ఊడే దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

## కాటారం డిఎస్పి సూర్యనారాయణ

*మల్హర్ రావు, జూలై 9, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో బుధవారం కాటారం డిఎస్పి సూర్యనారాయణ,కాటారం సీఐ నాగార్జున రావు, కొయ్యూరు ఎస్సై నరేష్ మరియు పోలీస్ సిబ్బందితో కలిసి గ్రామంలోని ప్రధాన రహదారుల వెంబడి పెట్రోలింగ్ నిర్వహించారు. అనుమానిత గుడుంబా స్థావరాలపై దాడి చేసి గుడుంబా తయారుచేసి విక్రయించే జోడు రవి అనే వ్యక్తి దగ్గర నుండి 24 లీటర్ల గుడుంబా పట్టుకుని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రజలు గుడుంబా మరియు గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కేయూ ఉద్యోగులకు ఈ ఆఫీస్ మేనేజ్మెంట్‌లో శిక్షణ

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 9 ప్రభాతవార్త :*



హైదరాబాద్‌లోని, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధికేంద్రంలో జూలై 7, 8, 9 తేదీలలో నిర్వహించిన మూడు రోజుల " ఈ-ఆఫీస్ మేనేజ్‌మెంట్ " శిక్షణ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఆడిట్ విభాగానికి చెందిన సీనియర్ అసిస్టెంట్ ఎన్. కిరణ్‌కుమార్, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీకి చెందిన జూనియర్ అసిస్టెంట్ ఎం. రాజేష్, అడ్మినిస్ట్రేషన్ విభాగానికి చెందిన పి. బాలాజీ, ఖమ్మం విశ్వవిద్యాలయ పీజీ కాలేజీకి చెందిన జే. వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ శిక్షణలో నోటింగ్, డ్రాఫ్టింగ్, ఎంఎస్ వర్డ్ బేసిక్స్, ఈ-ఆఫీస్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన పొందారు. అలాగే, మూడు రోజుల శిక్షణా కాలంలో రోజువారి కార్యాలయ వ్యవహారాల్లో ప్రావీణ్యం, పని తీరులో మెరుగుదల వంటి అంశాలు నేర్చుకున్నారు. ఈశిక్షణలో పాల్గొన్న వారిని, విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, బోధన బోధనేతర సిబ్బంది అభినందించారు.

# ప్రథమ బహుమతి సాధించిన సింగరేణి విద్యార్థులు

*భూపాలపల్లి, జూలై09, ప్రభాతవార్త*



నేషనల్ స్టెమ్ ప్రోగ్రామ్‌లో భాగంగా నిర్వహించిన పోటీలలో భూపాలపల్లి సింగరేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. జాతీయ స్టెమ్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ, ప్రభుత్వ సహాయం పొందిన విద్యార్థుల కోసం నిర్వహించిన పోటీలలో ఈ బహుమతిని సాధించటం గమనార్హం. విద్యార్థులలో సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మేథమెటిక్స్ నైపుణ్యంను వెలికితీయటం కోసం నిర్వహించిన పరీక్షలో సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్ పూజ్యలక్ష్మి, ఎస్ రుచితసాయి, ఎండి జవేరియా ప్రథమ స్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ ఝాన్సి రాణి తెలిపారు.

# సీపీఎస్ విధానం రద్దు చేసి ఓపీఎస్ విధానం అమలు చేయాలి

*భూపాలపల్లి, జూలై09, ప్రభాతవార్త*




సీపీఎస్ విధానంను రద్దు చేసి ఓపీఎస్ విధానంను అమలు చేయాలని టీఎన్జీవోస్ జిల్లా అద్యక్షులు, జేఏసీ చైర్మన్ బూరుగు రవి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవన్‌లో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈసందర్భంగా బూరుగు రవి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేయాలని, భూపాలపల్లి పట్టణంకు బ్యాడ్ క్లైమెట్ అలవెన్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సభ్యత్వ నమోదు చేపట్టాలని ఈ సందర్భంగా తీర్మానించారు. జిల్లా కార్యదర్శి దశరథరామారావు, రాష్ట్ర ఉపాద్యక్షుడు షఫీ ఆహ్మద్, రాష్ట్ర కార్యదర్శి జ్ఞానేశ్వర్‌సింగ్, సహాధ్యక్షులు సురేందం రెడ్డి, ఉపాద్యక్షులు వంశీకృష్ణ, వేణు, మురళీధర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జమాల్, సహాయ కార్యదర్శి భార్గవ్, మాళవిక, విజయ, రమణకుమార్, పరమేశ్వర్, సబిత, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఆర్టీసీ కార్మికుల నిరసన

*జూలై 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం వరంగల్ వన్ డిపో ముందు కేంద్ర ప్రభుత్వ విధానాలు వ్యతిరేకంగా ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు తమ నిరసనను తెలిపారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని యధావిధిగా తిరిగి 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని జాయింట్ యాక్షన్ కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్టాఫ్ అండ్ వర్కర్ ఫెడరేషన్ , ఎంప్లాయిస్ యూనియన్, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిటీ లోని మూడు డిపోలకు సంబంధించిన అధ్యక్ష , కార్యదర్శులు, స్టాఫ్ అండ్ వర్కర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సి.హెచ్. రామ్ చందర్, రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు టి ఎల్లయ్య, ఉపేంద్ర చారి, వై శ్రీనివాస్, ఎండి ఆర్కే పాషా, ప్రభాకర్, శీను, సి.హెచ్. శ్రీనివాస్, సంపత్, సాజిద్, ఆర్కే స్వామి, రమణ తదితరులతో పాటు సిటీలోని మూడు డిపోలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.




# దేశ వ్యాప్త సమ్మె సక్సెస్

## మూతపడిన కార్యాలయాలు

## ఉత్పత్తి జరగని సింగరేణి గనులు

*భూపాలపల్లి, జూలై09, ప్రభాతవార్త*

కేంద్రంలోని బీజేపి అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ సార్వత్రిక సమ్మెకు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు భూపాలపల్లి జిల్లాలో సమ్మె సక్సెస్ అయింది. దేశంలోని సంఘటిత, అసంఘటిత రంగంలోని సుమారు



152 ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న సుమారు 90 కోట్ల మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సమ్మెలో ప్రధానంగా సింగరేణి, పోస్టల్, రైల్వేలు, విద్యుత్, ఎల్ఐసి



తదితర రంగాలకు చెందిన ఉద్యోగులు సమ్మెలో పాల్గొని తమ నిరసనను తెలిపారు. ఒకరోజు సమ్మెలో పలు రంగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొంటున్న క్రమంలో పలు సేవలు నిలిచిపోయాయి. సింగరేణిలో సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటియుసి, ఐఎన్‌టియుసి, సీఐటియు, టీబీజీకేఎస్, ఐఎఫ్‌టియు తదితర సంఘాలు సమ్మెకు పిలుపు ఇవ్వగా కార్మికులు అందుకు మద్దతు పలికి విధులకు హాజరు కాలేదు. భూపాలపల్లి ఏరియాలోని సింగరేణిలో సమ్మె సందర్బంగా గనులలో ఉత్పత్తి నిలిచిపోయింది. బ్యాంకులు, ఎల్ఐసి, పోస్టల్ శాఖకు చెందిన కార్యాలయాలు మూతపడ్డాయి. ఉద్యోగులు జాతీయ సమ్మెకు మద్దతు పలకటంతో కార్యకలాపాలు స్తంబించిపోయాయి. సమ్మెను విజయవంతం చేయటం కోసం భూపాలపల్లి ఏరియాలో పలు కార్మిక సంఘాలకు చెందిన నాయకులు గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద నిరసన ర్యాలీలు చేపట్టాయి. ఏఐటియుసి, ఐఎన్‌టియుసి, సిఐటియు, టీబీజీకేఎస్, ఐఎఫ్‌టియు, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం తదితర సంఘాలకు చెందిన నాయకులు భూపాలపల్లి పట్టణంలో బుధవారం పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమంను చేపట్టి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఒకరోజు సమ్మె మూలంగా భూపాలపల్లి ఏరియాలోని గనులలో బొగ్గు ఉత్పత్తి సుమారు 13000 టన్నులు నిలిచిపోయింది. అత్యవసర సర్వీసులలో పనిచేస్తున్న కార్మికులు మినహా ఇతర ఉద్యోగుల సమ్మె బాట పట్టారు.



# మాదకద్రవ్యాల పదార్థాలపై అవగాహన సదస్సు

## దేశానికి యువతే వెన్నుము హనుమకొండ ఎస్సై పరశురాములు

*జులై 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:బుధవారం వాగ్దేవి ఫార్మసీ కాలేజ్ లో ఆంటీ డ్రగ్స్ పై జాగృతి కళాబృందం తో ఎస్సై పరశురాములు హనుమకొండ, డబ్ల్యూ ఏ ఎస్ ఐ లక్ష్మి ్ర, మరియు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాబృందం సిబ్బంది మత్తుపదార్థాలకు యువత అలవాటు వాడితే కలిగే అనర్ధాల గురించి పాటలు, నాటకాల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై పరుశురాములు మాట్లాడుతూ యువత మత్తు



పదార్థాలకు బానిస కాకుండా చదువులో రాణించి భవిష్యత్తులో మంచి హోదాలో స్థిరపడాలని అన్నారు. దేశానికి యువత వెన్నుముకని కాబట్టి యువత ఎంత బాగ చదువుకుంటే దేశం అంత అభివృద్ధి చెందుతుంది అన్నారు.

## పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాంల వితరన

*ప్రభుత్వ వార్త విద్యా విభాగం హనుమకొండ జూన్ 9 :*

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లగుట్టలో చదువుతున్న 160 మంది విద్యార్థులకు పల్లగుట్ట గ్రామ వాస్తవ్యులు, తిరుమలగిరి తహసిల్దార్ శ్రీ బాశెట్టి హరి ప్రసాద్ , వారి తండ్రి కీ.శే, బాశెట్టి రాములు గారి జ్ఞాపకార్థం తాను చదువుకున్న పల్లగుట్ట ఉన్నత పాఠశాల విద్యార్థులకు 35 వేల రూపాయల విలువగల స్పోర్ట్స్ యూనిఫామ్ (టీషర్ట్ మరియు ట్రాక్ సూట్స్ )లను అందజేయనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెనుమాటి వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ పాఠశాల విద్యార్థులు ఇటీవల సాధించిన విజయాలపట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, పాఠశాల విద్యార్థులు బుధవారం మరియు శనివారం సివిల్ దుస్తులలో రావడాన్ని గమనించి,పిల్లలందరికీ ఉపయోగపడేలా, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉండాలనే సంకల్పంతో స్పోర్ట్స్ యూనిఫామ్ అందించినట్లు తెలియజేశారు.ఇక నుండి ప్రతి బుధవారం మరియు శనివారం ఈ స్పోర్ట్స్ యూనిఫామ్ పిల్లలందరూ ధరించే విధంగా చూడాలని కోరారు.శ్రీ బాశెట్టి హరి ప్రసాద్ వితరణ పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పి ఈ టి దేవ్ సింగ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రేణుక, గ్రామస్తులు మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ, ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆకతాయిలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న షీ టీమ్

*జులై 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:హనుమకొండ లోనీ పబ్లిక్ గార్డెన్ ఏరియాలో మహిళల పట్ల ఆకతాయిల ఇబ్బందులు పేడుతున్నారు అనే విషయాన్ని తెలుసుకున్న షీ టీం బృందం నేటి సాయంత్రం సమయంలో రెక్కీ నిర్వహించి 6 మంది ఆకతాయిలను పట్టుకొని తమదైన శైలిలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఇదే విషయంపై రెక్కీ నిర్వహించి ఆకతాయిలకు పట్టుకొని కౌన్సిలింగ్ ఇచ్చిన షీ టీం ఇన్స్పెక్టర్ సుజాత మాట్లాడుతూ మహిళలకు రక్షణ కొరకు షీ టీం బృందం పనిచేస్తుందని, ఎలాంటి సమయాల్లో అయినా మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా వాట్సాప్, ఇంస్ట్రాగ్రామ్, ఫేసుబుక్, సామజిక మధ్యమాలలో గాని ఎలాంటి పరంగా అయినా మహిళలపై అలా చేసిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకొని మహిళకు నాయ్యం జరిగెలాగా చూస్తూ మరియు మహిళలపై ఏ లాంటి సంఘటనలు జరిగిన షీ టీమ్ ని



సంప్రదించాలని కోరారు. ఏమైనా సమాచారం ఇవ్వాలనుకుంటే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయగలరు 8712685257 8712685142 8712685270.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ, యాదగిరి, కానిస్టేబుల్స్ రాంరెడ్డి, ఇమ్రాన్, వంశీకృష్ణ, మహిళా కానిస్టేబుల్ పూర్ణ , లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## 4 లేబర్ కోడ్ లు రద్దు చేసే వరకు ఉద్యమిస్తాం



**కార్మిక సంఘాల డిమాండ్..దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా**

**భువనగిరిలో కార్మికుల భారీ ర్యాలీ**

*భువనగిరి రూరల్ జూలై 9 ప్రభాతవార్త*

: ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం భువనగిరి పట్టణంలోని సాయిబాబా గుడి వద్ద నుండి రైతు బజార్ ప్రిన్స్ చౌరస్తా వరకు కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను 4కోడ్ లుగా చేయడం వల్ల అన్ని రంగాల కార్మికులకు ఉద్యోగ భద్రత, పని భారం పెరిగి యాజమాన్యాలకు బానిసలుగా వేట్టి చాకిరి చేసే విధంగా ఉన్నాయని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు కార్మికులకు ఇచ్చిన హామీలు మర్చిపోయి ప్రజల పైన కార్మిక వర్గం పైన నిత్యం ధరలు పెంచుతూ అధిక భారం మోపుతున్నదని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలనె నిర్ణయిం అమలు కావడం లేదని వారు ఆరోపించారు

## విద్యార్థి దశ నుండే ఉత్తమ లక్షణాలను అలవర్చుకోవాలి

*భువనగిరి రూరల్ జులై 9 ప్రభాతవార్త*

:విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉత్తమ లక్షణాలు పెంపొందించుకోవాలని భువనగిరి రెవెన్యూ డివిజన్ అధికారి ఎం కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని జీనియస్ పాఠశాలలో జరిగిన ఇన్వెస్ట్ చర్ సెర్మని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు పాఠశాలలో విద్యార్థుల ఓటింగ్ ద్వారా ఎన్నికైన పాఠశాల హెడ్బాయ్, హెడ్ గల్, కెప్టెన్, వైస్ కెప్టెన్లుగా ఎన్నికైన విద్యార్థులకు సాచెసు, బ్యాడ్జెస్ అందజేసి అభినందించారు.విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సమాజానికి, ఉపయోగపడే విధంగా ఎదగాలని అన్నారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని పలువురికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు చెడు మార్గాన్ని కాకుండా మంచి మార్గాన్ని ఎంచుకున్నప్పుడే తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలరని తెలిపారు. విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యను బోధించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి, డైరెక్టర్ తోట శ్రీధర్ లు వారిని శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ,ప్రిన్సిపల్ బి స్వర్ణలత , వైస్ ప్రిన్సిపల్ దిలీప్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## సార్వత్రిక సమ్మెకు టిడబ్ల్యూజేఎఫ్ సంఘీభావం

*జూన్ 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపునకు సంఘీభావంగా హనుమకొండ ఏకశిలా పార్కు నుండి హనుమకొండ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించినట్లు హనుమకొండ జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు టీవీ రాజు, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్ తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపు చట్టాలతో పాటు 29 చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్ లను తేవాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తునందున దానికి నిరసనగా కార్మిక సంఘాలు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి, జర్నలిస్ట్ ల ఐక్యతను చాటుకున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక నల్ల చట్టాలను ఎత్తివేయాలని, దేశంలో వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధంచాలని డిమాండ్ చేశారు. బుధవారం రోజున దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపునకు టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ హనుమకొండలో జాతీయ కార్మిక సంఘాలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక ఏకశిలా పార్క్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకున్న అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపుల చట్టాలతో పాటు 44 చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్మిక సంఘాలు చేస్తున్న ఆందోళనకు మద్దతు ఇస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు టీవీ రాజు తెలియజేశారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవారికి మేలు చేయడమే లక్ష్యం

*రామన్నపేట, జూలై 9 ప్రభాతవార్త*

ఇందిరమ్మ రాజ్యంలో పార్టీలకతీతంగా ప్రతి పేదవారికి మేలు చేయడమే లక్ష ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని సిరిపురం, కొమ్మాయిగూడం, దుబ్బాక ,మునిపంపుల, పల్లివాడ, ఎన్నారం, కుంకుడు పాముల గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వారు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలోని పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేరుతుందని, ప్రజా రంజకమైన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఇందిరమ్మ ఇల్లు వస్తున్నాయని, గత బి ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మండలానికి ఒక్క ఇల్లు కేటాయించిన పాపాన పోలేదని, ఇప్పటికైనా గత టిఆర్ఎస్ పార్టీ నాయకులు బుద్ధి తెచ్చుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి,తాజా మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, నిదాన పెల్లి తాజా మాజీ సర్పంచ్ గుత్తా నర్సిరెడ్డి, పున్న జగన్మోహన్, రామిని రమేష్, ఎండి అక్రమ్ తదితరులు పాల్గొన్నారు

## నరేష్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి

*బీబీనగర్, జూలై 9 ప్రభాతవార్త*

మండలంలోని రావి పహాడ్ తండా కు చెందిన భాను నరేష్ నాయక్ మంగళవారం ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కొట్టింది మృతిచెందగా బుధవారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి బానోతు నరేష్ నాయక్ మృతదేహానికి పూలమాలు చేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మాజీ రైతుబంధు మండల అధ్యక్షుడు బొక్క జైపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపి కొంతం లింగయ్య యాదవ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, నాయకులు పంజాల సతీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.



# విద్యార్థులు ఇంగ్లీష్ పై పట్టు సాధించాలి. మంత్రి సీతక్క

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

ములుగు జిల్లా విద్యాశాఖ, దిశా ఫౌండేషన్, ఈఎల్ఎఫ్ ఇంగ్లీష్ సౌజన్యంతో రెండవ దశలో జిల్లాలోని 50 ప్రాథమిక పాఠశాలల్లో “లర్న్ టు రీడ్“ 90 రోజుల విద్యా కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలసిబుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం, విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడడం, ఆంగ్ల నైపుణ్యాల సాధన కోసం ములుగు జిల్లాలో విద్యాశాఖ, దిశా ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఇంగ్లీష్ బోధన కోసం చేపట్టిన కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో విజయవంతం చేయాలని అన్నారు. దిశా స్వచ్ఛంద సంస్థ వారి సేవలను, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకొని విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి దశలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆశించిన



ఫలితాలు సాధించినందున ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ మరో 50 పాఠశాలల్లో ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఉపాధ్యాయులు సహకరించి దిశా ఫౌండేషన్ సహకారంతో భోధించి పిల్లలకు ఆంగ్ల బాష పై పట్టు సాధించేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ అర్షం రాజు, సెక్టోరల్ అధికారులు రమాదేవి, గుళ్ళపెల్లి సాంబయ్య, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఐశ్వర్య, మంజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చేపల వేట నిషేధం...

**జూలై, ఆగస్టు నెలలు చేపలు గుడ్లు పెట్టి పిల్లలు చేసే తరుణం..**

**చేపల పునరుత్పత్తి ఇది అనువైన సమయం.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లాలో భారీ వర్షపాతం నమోదు అవుతున్నందున గోదావరి పరివాహక ప్రాంతంలోని మత్స్యకారులు ఎవరు కూడా గోదావరిలో చేపల వేటకు వేల్లకుడదని, ప్రభుత్వ ఉత్తర్వుల నెం:186 /పశు సంవర్ధక శాఖ, మత్స్యశాఖ తేది :25/11/1995 ప్రకారము జూలై, ఆగస్టు మాసములలో చేపల వేట నిషిద్ధమని, ఈ రెండు నెలలు చేపలు గ్రుడ్లు పెట్టి పిల్లలు చేసే సమయమని, చేపలు వేటాడుట నిషిద్ధమైనదని, సంఘ సభ్యులకు తెలియజేస్తూ బుధవారం జిల్లా మత్స్యశాఖ అధికారి టి. సల్మాన్ రాజ్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా మత్స్యకారులు ఎవరు జలాశయాలు, చెరువులు, కుంటలు, వాగులలో కానీ చేపల వేటకు, ఈతకు వెళ్లకూడదని, సంఘం పరిదిలో ఉన్న చెరువులు మత్తడి పోసేటప్పుడు, మత్తడి పోసే ప్రాంతములో ఎటువంటి సిమెంటు దిమ్మెలు, ఇనుప జాలీలు, కర్రలు, వలలు పెట్టకూడదని వీటిని ఏర్పరచడం వలన చెరువు కట్టలు, తెగిపోయే ప్రమాదము కలదని, ఒకవేళ ఏదైనా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం వారు కానీ, మత్స్యకారులు గానీ ప్రభుత్వ ఉత్తర్వులు అతిక్రమించినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని జిల్లా మత్స్యశాఖ అధికారి టి. సల్మాన్ రాజ్ తెలిపారు.

# మట్టి వాసన తెలిసిన మట్టి మనిషి సీతక్క : గడ్డం.సంతోష్

## సీతక్కకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సింగారం సింగర్ చిన్నోడు

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా మంత్రి సీతక్క క్యాంపు కార్యాలయంలో ఈరోజు ఆమె పుట్టినరోజు వేడుకలను అభిమానులు, పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తన గానంతో, మరవపురాని పాటలతో మంత్రి సీతక్కకు పాటల పట్టాభిషేకం చేసిన సింగారం సింగర్ చిన్నోడు గడ్డం.సంతోష్ మంత్రి సీతక్కను జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలో ప్రభాతవార్త ప్రతినిధితో గడ్డం సంతోష్ మాట్లాడుతూ... మట్టి వాసననుండి పుట్టే పల్లె పదాలంటే తనకెంతో మక్కువ అని, కల్మషం లేని మట్టి మనిషి సీతక్క పై పాడిన అనేక పాటలు ఎంతో ప్రజాధరణ పొందడానికి అవే కారణమన్నారు. రాబోయే రోజులలో మరెన్నో ప్రజాదరణ



పొందే పాటల రూపకల్పనకు బీజం వేస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చరువు చేసిన మంత్రి సీతక్క పై త్వరలో ఒక ఆల్బమ్ చేయబోతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగర్ గడ్డం సంతోష్ తో పాటు, ఆజాద్ పాల్గొన్నారు

# దివ్యాంగులకు మోటార్ వెహికల్స్ పంపిణీ.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో బుధవారం జిల్లా సంక్షేమ శాఖ, మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు రెండు మోటారు వెహికల్స్ ను కోడిసెలకుంట గ్రామంలోని బానోతు యాకూబ్, నర్సాపూర్ గ్రామం గుర్రం శ్రీహరి లకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలసి పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి టి.రవి, సి.డి.పి.ఓ. శిరీష, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు

**ప్రభాత వార్త వాజేడు** ములుగు జిల్లా వాజేడు మండలంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) 54వ పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు ఎస్సి హాస్టల్లోని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి సీతక్క నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తమ సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నాను అని ఆయన తెలిపారు ఈ వేడుకల్లో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రి సీతక్క శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దాట్ల సీతారామరాజు, నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాజావలి అనుముల సంజీవ్, చెన్నం శ్రీను, గుద్దేటి ఏసు తదితరులు పాల్గొన్నారు



# ములుగు వార్త



## కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ సిహెచ్.మహేందర్ జి.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



మోడల్ స్కూల్ జవహర్ నగర్, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం చల్వాయిలో ఏర్పాటు చేయబడిన కంప్యూటర్ ల్యాబ్ ను బుధవారం ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్.మహేందర్ జి ప్రారంభోత్సవం చేశారు. ఈ రెండు పాఠశాలలలో ప్రతి పాఠశాలకి 10 కంప్యూటర్లు, ఒక ప్రింటర్ అందజేసినటువంటి డాక్టర్ అంబటి శ్రీజన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అగ్రికల్చర్ కాలేజ్ ఆరెపల్లి వరంగల్ వారిని, ఏ.శ్రీధర్ రాజు ఫౌండర్ ప్రెసిడెంట్ కాకతీయ కళ పీఠం వరంగల్ వారిని అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్.మహేందర్ జి అభినందించారు. పాఠశాలకు కంప్యూటర్లు, ప్రింటర్ అందించినందుకు దాతలకు పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ గ్యాదరి రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, మోడల్ స్కూల్ జవహర్ నగర్ ప్రిన్సిపల్ కృష్ణ, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం చల్వాయి స్పెషల్ ఆఫీసర్ వెంకట లక్ష్మి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క జన్మదిన సందర్భంగా ఉచిత వైద్య శిబిరం

**పి ఆర్ ఆర్ చారిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగులకు వైద్య పరీక్షలు ఉచిత మందుల పంపిణీ**

**ప్రభాతవార్త జులై 9 ఏటూరు నాగారం :** రాష్ట్ర పంచాయతీరాజ్ , గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జన్మదిన సందర్భంగా ఉద్యోగ జేఏసీ పి ఆర్ ఆర్ చారిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం మెగా హెల్త్ క్యాంపు ను శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణ ప్రాంగణంలోనిర్వహించారు. మంత్రి సీతక్క జన్మదినం సందర్భంగా వైద్య శిబిరంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి సుమారు500 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు . అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పిఆర్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మడుగూరీనాగేశ్వరరావు మాట్లాడుతూ మంత్రి సీతక్క జన్మదిన సందర్భంగా పేదలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందని ,మంత్రి సీతక్క ములుగు జిల్లా ఆదివాసి ప్రాంతం అభివృద్ధి కొరకు నిత్యం పాటుపడుతుందని సీతక్క ఆధ్వర్యంలో ములుగు జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు .తమ ట్రస్ట్ ద్వారా మున్ముందు ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహిస్తూ ,క్రీడాకారులను ప్రోత్సహిస్తూ మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో. ప్రముఖ వైద్య నిపుణులు కార్డియాలజిస్ట్ మేఘన ,గైనకాలజస్ట్ మానస రాణి ,పలమలాజిస్ట్ తనుజ ,శ్రీ పీడియాట్రిక్ మానస ,ఆర్థోపెడిక్ డాక్టర్ సాయి చరణ్ రెడ్డి, ఎం డి కె నాగరాజు, డాక్టర్ దీప , ట్రస్ట్ కమిటీ సభ్యులు మడుగురి సుధాకర్ మడుగురి సంధ్య పాలకుర్తి శ్రీనివాస్ సంజీవ్ గుల్లగట్టు సంజీవ్ గద్దెల సత్యం ముకెర బిక్షపతి తదితరులు పాల్గొన్నారు



# బిజెపి ప్రభుత్వ నిరంకుశ విధానాలపై ఉద్యమించాలి

**దేశంలో కార్పొరేట్ ఆస్తులు పెరుగుతున్నాయి.**
**పేదలు మరింత పేదలుగా మారుతున్నారు.**
**తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా**



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలని సిఐటియు ములుగు జిల్లా ప్రాక్షన్ కమిటీ మెంబర్ సోమ మల్లారెడ్డి అన్నారు. బుధవారం గోవిందరావుపేట సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా స్థానిక తాసిల్దార్ కార్యా లయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానా లపై పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి మల్లారెడ్డి మాట్లా డుతూ బిజెపి ప్రభుత్వం కార్మికుల పట్ల నిరంకుశ వైఖరి అవలంబిస్తుందని అన్నారు. కార్పొరేట్లకు అను కూలంగా కార్మికుల ను శ్రమ దోపిడీ చేస్తుందని ఆరోపించారు . రాజ్యాంగం కల్పించిన 29 కార్మిక చట్టాలను తొలగించి దాని స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చిందని అన్నారు . ఎనిమిది గంటల పని విధానాన్ని 10 గంటలు చేయడం ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి నిదర్శనమని మండిపడ్డారు . కనీస వేతనం చట్టం ప్రకారం 26000 ఇవ్వాల్సి ఉన్న ఆ చట్టాన్ని నవరించి రోజుకి 178 రూపాయలతో సగటు మనిషి జీవించాలని అనడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాలు ప్రజలకు అనుకూలంగా ఉండాలి కానీ ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి ప్రాథమిక హక్కులను కాల రాస్తున్నాయని ధ్వజమెత్తారు. కార్పొరేట్ల మోజులో ప్రభుత్వాలు తులతూగు తున్నాయని ఆరోపించారు. దేశంలో కార్పొరేట్ ఆస్తులు పెరుగుతున్నాయని పేదలు మరింత పేదలుగా మారుతున్నారని అన్నారు. దేశంలో ధరల పెరుగుదల నిరుద్యోగం పేదరికం విలయ తాండవం చేస్తున్నాయని అన్నారు. కార్మికులకు సంఘాలు పెట్టుకునే హక్కు లేకుండా ప్రభుత్వం కార్మికుల గొంతు నొక్కుతున్నదని మండిపడ్డారు. రైతులకు గిట్టుబాటు ధర లేదని ,ఉపాధి హామీ చట్టం అటకెక్కిందని అన్నారు. ఈ ప్రభుత్వాలు ఎవరి ప్రయోజనం పనిచేస్తున్నాయో ప్రజలు ఆలోచించాలని కోరారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని లేనట్లయితే కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. అనం తరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ సృజన్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు జిట్టబోయిన రమేష్ ముమ్మడి ఉపేంద్రచారి కమిటీ నాయకులు పద్మారాణి ,కనకలక్ష్మి ,,ఐలయ్య,సాంబయ్య, సంపత్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల మురళి, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్. వల్లపు రాజు బ్రహ్మాచారి సువర్ణ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం వార్త

## ములుగు జిల్లా వాసికి డాక్టరేట్

**బిజినెస్ మేనేజ్మెంట్ లో డాక్టరేట్ పొందిన జైల్ సింగ్**
**గవర్నర్ చేతుల మీదుగా పట్టా అందుకున్న జైల్ సింగ్**



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మాస్టర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ లో పిహెచ్.డి పూర్తి చేసి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా భూక్య జైల్ సింగ్ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. మండలంలోని జవహర్ నగర్ గ్రామానికి చెందిన బానోత్ జైల్ సింగ్ కాకతీయ యూనివర్సిటీలో పరిశ్రమల మెరుగు, ఉద్యోగుల పనితీరు, బిజినెస్ మరియు కంపెనీల లావాదేవీలపై మాస్టర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ లో పిహెచ్.డి పూర్తి చేసి డాక్టరేట్ పొందాడు. అంతే కాకుండా గతంలో రిలేషన్ షిప్స్ మీద పుస్తకం రాసి పలువురి మన్ననలు పొందారు. మాస్టర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ లో పిహెచ్.డి పూర్తి చేసిన జైల్ సింగ్ సోమవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకొని ములుగు జిల్లా ప్రజల ప్రశంసలు పొందారు.




# భూ సమస్యలపై సత్వర పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ బృందాలు

**ములుగు ఆర్డీఓ వెంకటేష్**



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా వెంకటాపూర్ మండలంలో ఏప్రిల్ 17వ తేదీ నుండి 30 వరకు రెవెన్యూ సదస్సులు 9!!రెవెన్యూ గ్రామాలలో నిర్వహించి రైతుల నుండి 4555 అర్జీలను స్వీకరించడమైనదని ఆర్డీఓ వెంకటేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దరఖాస్తులను 9 రెవెన్యూ బృందాలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయి మరియు రికార్డుల పరిశీలన అనంతరం 1841 దరఖాస్తు లను ఆమోదించడం జరిగిందని, అంగీకరించబడిన పిటిషన్లలో 1374 సాదాబైనామా పిటిషన్లు ఉన్నట్లు, ప్రస్తుతం ఈ సాదాబైనామా అర్జీల ప్రక్రియ ప్రస్తుతం రాష్ట్ర ఉన్నత న్యాయస్థాన పరిధిలో ఉందని, ఇవి కాక 513 పిఓటి దరఖాస్తులు!!మరియు 143 నూతన అసైన్మెంట్ దరఖాస్తుదారులను అర్హులుగా గుర్తించడం జరిగిందని, ఈ విషయంపై!!తదుపరి ప్రభుత్వ ఆదేశానుసారం చర్యలు తీసుకుంటా మని ఆయన తెలిపారు. రైతుల యొక్క ఆమోదింపబడిన దరఖాస్తులు సాద బైనామా మినహా అన్ని భూ భారతి పోర్టల్ లో అప్డేట్ చేయబడినవని, రైతులు తమ తమ పిటిషన్ల స్థితిగతులను తెలుసుకోవాలంటే 9985839187 నెంబర్ కి ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 లోపు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చని లేదా నేరుగా వెంకటాపూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి సందేహాలు నివృతి చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):**



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వెంకటాపూర్ మండలంలోని అడవిరంగాపూర్ గ్రామ శివారులో గల ఎర్రచెరువు సమీపంలో వైకుంఠదామం వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై చల్లా రాజు తెలిపారు. బుధవారం ఉదయం మగ వ్యక్తి చనిపోయి ఉన్నాడని, ఈ వ్యక్తి యొక్క ఆచూకీ తెలిసినవారు వెంకటాపూర్ పోలీసులకు 8712670083 నెంబర్ కి సమాచారం అందించాలని సూచించారు.

# లేబర్ కోడ్స్ రద్దు చేసే అంత వరకు పోరాటం ఆగదు

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రఘుపతిరావు..**



**ప్రభాత వార్త వాజేడు** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా వాజేడు మండల కేంద్రంలో సి ఐ టి యు ఆధ్వర్యంలో మండలంలోని వివిధ కార్మికులు సంతపాకల సెంటర్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ కార్యా లయంలో ఇచ్చారు.అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రఘువతిరావు మాట్లాడుతూ కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4లేబర్ కొడ్స్ తీసుకువచ్చారని కార్మిక హక్కులను హరించేందుకు కార్మికుల ను బానిసలను చేసేందుకు కార్పొరేట్ లకు రెడ్ కార్పెట్ పరిచేందుకు బీజేపీ పునుకుందని బడా బాబులకోసం తప్ప కార్మికుల కోసం ఏ మాత్రమ్ పట్టించుకోవటం లేదని కనీస వేతనాలు అమలు చేయకుంట శ్రమ దోపిడీ చేస్తుందని స్కిం వర్కర్స్ కు ఉద్యోగ భద్రత లేకుంట అబద్రత తో జీవిస్తున్నారని వర్కర్స్ కి బీమా సౌకర్యం కూడా లేదని పని సందర్భం గా ప్రమాదాలు జరుగుతే ఆదుకునే నాథుడే లేరని కార్మికుల కు స్కిం వర్కర్లకు ఇకనైనా బీమా సౌకర్యం కల్పించాలని వారు మాట్లాడుతూ డిమాండ్ చేశారు, కార్మికుల పని ప్రారంభించేందుకు ప్రభుత్వం జీవో నెంబర్ 282 తీసుకువచ్చిందని ఎనిమిది గంటల పని విధానాన్ని 10 గంటలకు పెంచిందని కార్పొరేట్ల కోసం మాత్రమే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని కార్మికుల కోసం ఏమాత్రం కాదని కార్మికుల రెక్కల కష్టాన్ని న్ని దోచుకునేందుకు పని గంటలు పెంచారని ఈ జీ ఓ ను వెంటనే రద్దు చేయాలని వారు మాట్లాడుతూ డిమాండ్ చేశారు, ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నా రని కేటాయించిన బడ్జెట్ని కూడా వేరే రంగాలకు కేటాయింపులు చేస్తున్నారని కార్మికులు పనిచేసిన పని దినాలు కూడా వేతనాలు సక్రమంగా చెల్లించడం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పథకం ప్రారంభమైనప్పుడు కేటాయించిన పనీ దినలే తప్ప పనిరోజులు పెంచలేదని కొత్త జాబ్ కార్డులు కూడా ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, రైతులు పండించిన పంటకి గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని నకిలీ విత్తనాలతో బలజాతి సంస్థల మోసాలతో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని వాటిని అదుపు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవు తున్నాయని మోసపోయిన రైతులు ఆందోళన చేస్తే తప్ప ప్రభుత్వాలు పట్టించుకునేటువంటి పరిస్థితుల్లో లేవని వారు మాట్లాడుతూ ఉన్నారు 4 లేబర్ కొడ్స్ రద్దు చేసేంతవరకు ఈ పోరాటం కొనసాగుతుందని వారు మాట్లాడుతూ పిలుపూ నిచ్చారు.ఈ సమ్మెలో మండలం లోని ఆశా, అంగన్వాడీ, గ్రామపంచాయతీ, మధ్యాహ్నం భోజన వర్కర్స్ తో పాటు.. పేరూరు జిల్లా కోపరేటివ్ బ్యాంక్ సిబ్బంది, వాజేడు కార్యాలయం సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు...ఈ కార్యక్రమం లో సీఐటీయూ మండల కన్వీనర్ కంబాల పల్లి కొండయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బచ్చల కృష్ణబాబు,నాయకులు యాలం శాంతకుమారి ఎట్టి సరిత, నల్లేబోయిన దేవి, సత్యవతి, దుబ్బ దేవమ్మ, పాయం కుమారి, తోలేం ముత్తయ్య బలుసుపాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు....

## మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు.

**మంగపేట జూలై 8, ప్రభాతవార్త.**

మంగపేట మండలంలోని మంత్రి సీతక్క జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.మంగపేట , కమలాపురం పార్టీ కార్యాలయాల వద్ద గ్రామ, మండల కమిట ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య హాజరై మాట్లాడా రు. బుధవారం రోజున బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి నిరంతరం ములుగు జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ప్రతి పేదోని ఇంటికి ఆడబిడ్డ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ..దనసరి అనసూయ సీతక్క జన్మదిన సందర్భంగా మంగపేట, కమలాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో. మండల అధ్యక్షుడు మైలా జయరాం రెడ్డి, జిల్లా కార్యదర్శి తూడి భగవాన్ రెడ్డి. బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పెద్ది, జిల్లా కార్యదర్శి . మసిరెడ్డి వెంకట రెడ్డి బెవర సత్యనారాయణ. ప్రధాన కార్యదర్శి మేడిపల్లి శశి కుమార్. ప్రచార కార్యదర్శి కోల శివ.సీనియర్ నాయకులు. ఐరెడ్డి సాంబ రెడ్డి. బండారి వెంకటేశ్వర్లు. గూడూరు రంజిత్. ఎండి మొహమ్మద్. అజ్మీర రాజు. సదానందం. మూర్తి. భూక్య రవి. తదితరులు పాల్గొన్నారు.



### మృతుడి కుటుంబానికి ప్రజాసేవ చారిటబుల్ ట్రస్టు సహాయం

**మంగపేట జూలై8, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని సంగ పల్లి గ్రామానికి చెందిన పిల్లలమర్రి.సత్యం ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ పరిస్థితి, నిరుపేదరికం ఉందని తెలుసుకున్న ప్రజాసేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గుడివాడ శ్రీహరి రూపాయలు 2000 ఆర్థిక సహాయం ట్రస్ట్ ముఖ్య సలహాదారులు జై భీమ్ రామ్మోహన్ చే అందచేశారు. మృతుడి కుటుంబ సభ్యులు ట్రస్ట్ చైర్మన్.శ్రీహరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు. కనుకుంట్ల. నాగరాజు, పిల్లలమర్రి.వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## విశాలాక్షి మాస పత్రిక వార్షికోత్సవంలో సత్యనారాయణకు అవార్డు

**-జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో అవార్డుల గ్రహిత**

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై9,(ప్రభాతవార్త):






సాహిత్య పత్రిక విశాలాక్షి 16వ వార్షికోత్సవం సందర్భంగా జాతీయస్థాయిలో నిర్వహించిన సాహితీవేత్త మామిడిపూడి రామకృష్ణయ్య స్మారక కార్టూన్ పోటీలలో నా గ్రంథాలయాలు నేటి స్థితిపై వేసిన నా గ్రంథాలయాలు నేటి స్థితిపై ఏ.డి (జిల్లా ట్రెజరీ మహబూబాబాద్) వెంటపల్లి సత్యనారాయణ వేసిన కార్టూన్‌కు అవార్డు దక్కింది. ఈ నెల 20న ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులో జరిగే అవార్డు ఫంక్షన్‌కి హాజరై సత్కారం అందుకోవాలని పత్రిక యాజమాన్యం ఈత కోట సుబ్బారావు బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. వెంటపల్లి సత్యనారాయణ ఉద్యోగ రిత్య అత్యంత బిజీగా ఉండి కూడా సమయాన్ని కేటాయించి అనేక కర్టూన్‌లను గీసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సైతం అవార్డులు గెల్చుకోవడం పట్ల పలువురు అభినందిస్తున్నారు. తన ప్రతిభను వెలికి తీసి తన కన్న తల్లిదండ్రులకు, గ్రామానికి కాకుండా తాను పనిచేస్తున్న మహబూబాబాద్‌జిల్లాకు జాతీయ, అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారు. తన కలంతో కళారంగానికి వన్నె తెచ్చిన వ్యక్తి సత్య నారాయణ అని పలువురు కొనియాడారు. తన నైపుణ్యంతో ముున్ముందు అనేక కార్టూన్‌ల గీసి సత్తాచాటాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

## టీ-హబ్‌తో అవగాహన ఒప్పందాలపై చర్చించిన కేయూవిసి

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 9 (ప్రభాతవార్త) :

కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి విశ్వవిద్యాలయ రుసా నోడల్ ఆఫీసర్ ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డి హైదరాబాద్‌లోని టి-హబ్ కార్యాలయాన్ని సందర్శించి, విశ్వవిద్యాలయం తరపున అవగాహనా ఒప్పందానికి సంబంధించిన విధివిధానాలపై చర్చించారు. ఈ సందర్శన సందర్భంగా టి-హబ్‌లో అందుబాటులో ఉన్న వసతులు, వనరులు, సదుపాయాలను పరిశీలించారు. ఈ వనరులు కాకతీయ విశ్వవిద్యాలయ టీ-హబ్ అభివృద్ధికి ఎలా ఉపయోగపడతాయో, అలాగే రెండు పక్షాల బాధ్యతలు, అంకూర్ సంస్థలకు కావలసిన సదుపాయాలపై కూడా సమగ్రమైన చర్చ జరిపారు. ఈ కార్యక్రమంలో టి-హబ్ చీఫ్‌ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కవికృత్ టి-హబ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ తాలుక్ పాల్గొని, టి-హబ్ అభివృద్ధికి టి-హబ్ తరపున పూర్తి సహకారం అందిస్తామని వెల్లడించారు. తెలంగాణా రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు చొరవతో కాకతీయ విశ్వవిద్యాలయం టి-హబ్‌ను వరంగల్ వంటి టైర్-2 పట్టణాల్లో తెలంగాణాలో ఒక మోడల్‌గా తీర్చిదిద్దేందుకు ఈ అవగాహనా ఒప్పందం ముందుకు తీసుకువెళ్లబోతుందని వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ ఒప్పందం అమలు అయిన వెంటనే కాకతీయ విశ్వవిద్యాలయంలో ఇన్నోవేషన్, స్టార్టప్స్‌కు మంచి ప్రోత్సాహం లభిస్తుందని ఆయన తెలిపారు.



# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేయాలి

**-పనిగంటల పెంపును ఉపసంహరించాలి**

**-సార్వత్రిక సమ్మెకు వామపక్షపార్టీల మద్దతు**

మహబూబాబాద్ టౌన్,జూలై9,(ప్రభాతవార్త):




కేంద్రప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దుచేయాలని వామపక్ష పార్టీల జిల్లా కార్యదర్శులు సాదుల శ్రీనివాస్, బి.విజయసారథి, గౌని ఐలయ్య, పాయం చిన్నచంద్రన్న నసవ పొమ్మయ్యలు డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ కార్మిక వర్గం ఎన్నో ఉద్యమాలు, త్యాగాలతో సాధించుకున్న 29కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు. ఈ లేబర్‌కోడ్‌ల వెనుక కార్మికుల జీతాలు తగ్గింపు, పనిభద్రత లేకపోవడం, పర్మినెంట్‌ను రద్దుచేసి కాంట్రాక్ట్‌వ్యవస్థను కొనసాగించడం, సంఘాల ఏర్పాటుకు నిషేదం, సమ్మెలకు అనుమతి నిరాకరణ వంటి నిర్ణయాలతో కార్మికుల పొట్ట గొడుతున్నారని మండిపడ్డారు. ఓ వైపు మనువాద విధానాలను, మరోవైపు సరళీకరణ విధానాలను ఏకకాలంలో అమలుచేయడం ద్వారా దేశంలో అంతరాలు అత్యంత వేగంగా పెరుగుతున్నాయన్నారు. లేబర్‌కోడ్‌లను అమలు చేయడం కోసం 282జీవోను తీసుకొచ్చి 10గంటల పని విధానాన్ని రద్దు ప్రయత్నాలను కార్మిక వర్గం గట్టిగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆకుల రాజు, రేషపల్లి నవీన్, పర్వత కోటేష్, కొత్తపల్లి రవి, మధార్, బి.అజయ్, సూర్యం, లింగన్న, నాగన్న, స్నేహబిందు, శ్రీనివాస్, రాజన్న, రామ్మూర్తి, శ్రీనివాస్, దేవేందర్, కుమార్, శంకర్, శ్రావణ్, వెంకన్న, కట్టయ్య, పాపారావు, వెంకన్న, జబ్బార్, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, యాకయ్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాల కళాజాత

**- అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి**

నర్సంపేట, జూలై 9, (ప్రభాతవార్త



ఇందిరా మహిళా శక్తి సంబరాల కళాజాత అని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమం. కోటీ మంది మహిళలను కోటీశ్వరులను చేయడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత సాధించడానికి అడుగులు వేయడం జరిగింది. అందులో భాగంగా బుధవారం నర్సంపేట మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో మహిళలను చైతన్య పరచడం కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ మహిళలోకాన్ని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం కోసం ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందన్నారు. ఈ యొక్క కార్యక్రమాన్ని మహిళా లోకం అందరు కూడా వినియోగించుకుని వ్యాపారవేత్తలుగా ఆర్థికంగా బలపడాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగంలో కూడా సబ్సిడీపై కోళ్ల పెంపకం పాల డైరీల నిర్వహణ, ఆర్టీసీ బస్సులను మహిళా సంఘాలకు అద్దెకివ్వడం వడ్డీలేని రుణాలను అందించడం తదితర అనేక కార్యక్రమాలను ప్రభుత్వం తీసుకువచ్చిందని, ఇవన్నీ కూడా మహిళా సంఘాలు ఉపయోగించుకొని ఆర్థికంగా బలపడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్ ఆధ్వర్యంలో కళాకారులు తాళ్ల సునీల్ పడిదం రాజేందర్, గాదెపాక బాబు కళా ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాట భాస్కర్, మెప్మా డిఎంసి రేణుక, ఆడిఎంసి వహీదా, యూనియన్ బ్యాంక్ మేనేజర్ బాలాజీ, డిస్టిక్ ఆర్పో జీవన్, టిఎల్ఎఫ్ అధ్యక్షులు టీపీవీస్ అధ్యక్షులు, టిఎల్ఎఫ్ ఓబీలు, ఆర్‌పిలు స్రవంతి, సునీత, పద్మ, రమా, అనిత, హేమ, భాగ్య, జ్యోతి, నూకల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేయాలి

చిన్నగూడూరు,జూలై9,(ప్రభాతవార్త):



చిన్నగూడూరు మండలంలోని ఆకేరువాగు నుండి ఇసుకను ఇందిరమ్మ ఇళ్ల పేరు చెప్పుకొని అక్రమంగా కూపన్లు తీసుకొని ఇసుక రవాణా చేస్తున్న వారిని కట్టడి చేయాలని చిన్నగూడూరు కాంగ్రెస్‌పార్టీ నాయకులు మండలకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారు రాములును కోరారు. ఎక్కడో దూర ప్రాంతం నుండి ఇక్కడకు వచ్చి ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అక్రమంగా ఇసుక రవాణా చేయకుండా జాగ్రత్త తీసుకోవాలని, స్థానిక ఇండ్లకు సరిపోయే కూపన్లు ఇవ్వాలన్నారు. అక్రమ ఇసుక రవాణా దారులకు సహకరించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు గునిగంటి కమలాకర్, మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సుదగాని నగేష్, పల్లె కిరణ్, రాజు, బిక్షపతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్‌లో వ్యాపారాలు నిర్వహించేలా చర్యలు చేపట్టండి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**ఖాజీపేట మార్కెట్ బాల సముద్రం ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో సందర్శన**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

ఖాజీపేట మార్కెట్ లో వ్యాపారాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనర్ నగర పరిధి లోని ఖాజీపేట మార్కెట్ బాల సముద్రం ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి లో సందర్శించి సమర్థవంతం గా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ రోడ్ల మీద వ్యాపారాలు నిర్వహించడం వల్ల వినియోగదారులు మార్కెట్ లోకి రావడంలేదని కాజీపేట మార్కెట్ కు సంబంధించి స్థానిక మార్కెట్ దారులు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో రోడ్డు మీద కూరగాయలు అమ్మే వారిని మార్కెట్ లో వ్యాపారాలు నిర్వహించుకునేలా చూడాలని ఇంటిగ్రేటెడ్ నాన్ వెజ్ మార్కెట్ లు ఓపెన్ చేసి మటన్ చికెన్ విక్రయించే



దుకాణాలను అక్కడే వ్యాపారాలు నిర్వహించేలా చూస్తూ మార్కెట్ ను వినియోగంలోకి తీసుకురావాలని, కూరగాయల మార్కెట్ యందు పోలీసు, పట్టణ ప్రణాళిక విభాగం ఇంజనీరింగ్ విభాగాల సమన్వయంతో స్ట్రీమ్ లైన్ చేసి వీధి వ్యాపారులకు ఉపాధి అందేలా చూడాలని, స్లాటర్ హౌస్ చిన్నగా ఉందని ఇందుకు కావలసిన కనీస మోలిక సదుపాయాలు కల్పించాలని అవకాశం ఉంటే నూతన వదశాల ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. బాలసముద్రంలోని కోకో పిట్ యూనిట్ ను పరిశీలించిన కమిషనర్ నిర్వహణ బాగుందని కొబ్బరి బొండాల వ్యర్థాలు ఎక్కువగా పేరుకు పోయి ఉన్నాయని వేగవంతంగా ప్రాసెసింగ్ చేసి నిల్వ లేకుండా చూడాలని ఈ యూనిట్ కార్పొరేషన్ కు మోడల్ గా నిలుస్తుందని 50 కిలో గ్రామ ల బల్క్ వేస్ట్ జనరేటర్ ను కమిషనర్ పరిశీలించారు . వర్మీ కంపోస్ట్ యూనిట్ చాలా బాగుందని దీనిని మరింత బలోపేతం చేయడానికి మరో షెడ్ ను ఏర్పాటు చేసి సామర్థ్యాన్ని పెంచాలని ఈ ఈ నీ ఆదేశించారు. బయో మిథనైజేషన్ ప్లాంటుకు మరమత్తులు చేపట్టి పునరుద్ధరించాలని అలా కాని పక్షంలో ఇదే ప్రాంతం లో నూతన బయో మిథనైజేషన్ ప్లాంటు ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని విండ్రో కాంపోస్టు యూనిట్ ఉన్న ప్రాంతంలో నీరు చేరుతుందని దానిని అరికట్టడానికి అక్కడ మొరం వేసి అరికట్టి బలోపేతం చేయాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఎం.హెచ్.ఓ డా. రాజారెడ్డి వెటర్నరీ వైద్యులు డాక్టర్ గోపాలరావు ఈ ఈ రవి కుమార్ డి ఈ సారంగం ఏ ఈ లు రాగి శ్రీకాంత్ మేనక సానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ వావ్ ప్రతినిధి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అనధికారిక లే ఔట్‌లు తొలగించాలి

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

**మ్యూనిసిపల్ స్థలాలను రక్షించాలి**

**వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించండి**

**టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశం**

వరంగల్ బ్యూరో ప్రభాత వార్త

బల్దియా పరిధి లోని అనధికారిక లే ఔట్ లను గుర్తించి తొలగించుటకు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని



మేయర్ చాంబర్ లో టౌన్ ప్లానింగ్ అధికారులతో జరిగిన సమావేశంలో మేయర్ సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూనగరంలో అనధికారిక లే ఔట్ లు ప్లాట్ లను కొనుగోలు. చేయకూడదని వీటి పట్ల ప్రజల్లో చైతన్యం కలిగించడానికి టౌన్ ప్లానింగ్ విభాగం వివిధ సామాజిక మాధ్యమాలు కరపత్రాలు ఫ్లెక్సీ ల ద్వారా అవగాహన కలిగించాలని మేయర్ అధికారులను ఆదేశించారు మున్సిపాలిటీ కి చెందిన ఓపెన్ ప్లాట్లు కాంపౌండ్ వాల్ లేని మున్సిపల్ స్థలాలు పార్కు లు బల్దియా కు చెందిన ప్రాపర్టీలని సూచించే విధంగా బోర్డు లు ఏర్పాటు చేయాలని, గ్రీన్ ఏరియా కు సంబంధించిన ప్రాపర్టీ ని ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షి ంచాలని, బల్దియా వ్యాప్తంగా క్షేత్ర స్థాయి లో టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది అనధికార లేఅవుట్ లు, ముందస్తుగా గుర్తించాలని, వర్షాకాలం నేపద్యం లో నగర వ్యాప్తం గా ఉన్న శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి వారికి నోటీసులు అందించి ప్రాణ, ధన నష్టం కలుగ కుండా ఖాళీ చేయించాలని, అపార్ట్మెంట్ లలో గల సెల్లార్ ప్రాంతాల్లో విద్యుత్ ఉపకరణాలు లేకుండా చూడాలని ఈ సందర్భం గా మేయర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ అసిస్టెంట్ సిటీ ప్లానర్లు శ్రీనివాస్ రెడ్డి రజిత యెర్రాద్ ప్రశాంత్ తోపాటు టిపిఎస్ లు టి పి బి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# భాధితులకు అందుబాటులో ఉంటాం

**ఆకతాయిలను అదుపులోకి తీసుకున్న షీ టీమ్**

**వరంగల్ షీ టీమ్ ఇన్స్పెక్టర్ సుజాత**

వరంగల్ క్రైం జులై 9 ప్రభాతవార్త

హనుమకొండ లోనీ పబ్లిక్ గార్డెన్ ఏరియాలో మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్న ఆకతాయిలను వరంగల్ షీ టీం సిబ్బంది బుధవారం అదుపులోకి తీసుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు షీ టీం బృందం బుధవారం సాయంత్రం రెక్కీ నిర్వహించి 6గురు ఆకతాయిలను పట్టుకొని తమదైన శైలిలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఇన్స్పెక్టర్ సుజాత మాట్లాడుతూ మహిళలకు



రక్షణ కొరకు షీ టీం బృందం పనిచేస్తుందని ఎలాంటి సమయాల్లో అయినా మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా వాట్సాప్, ఇంస్టాగ్రామ్, ఫేసుబుక్, సామజిక మధ్యమాలలో మహిళలపై ఎలాంటి పరమైన వేధింపులకు పాల్పడినా ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకొని మహిళకు నాయ్యం జరిగెలాగా చూస్తామని హెచ్చరించారు. మహిళలపై ఏ లాంటి సంఘటనలు జరిగినా షీ టీమ్ ని సంప్రదించాలని కోరారు. ఏమైనా సమాచారం ఇవ్వాలనుకుంటే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయాలని 8712685257 8712685142 8712685270 హెడ్ కానిస్టేబుల్ సూర్య నారాయణ, యాదగిరి, కానిస్టేబుల్స్ రాంరెడ్డి, ఇమ్రాన్, వంశీకృష్ణ, మహిళా కానిస్టేబుల్ పూర్ణ , లావణ్య తదితరులు పాల్గొన్నారు.

**వరంగల్ వార్త**

## గంజాయి రవాణాలో నలుగురు నిందితుల అరెస్ట్

**కోణార్క్ ఎక్స్ ప్రెస్ లో 8.7 కిలోల గంజాయి స్వాధీనం**

**వివరాలను వెల్లడించిన వరంగల్ ఆర్పీఎఫ్ సీఐ శ్రీనివాస్ గౌడ్**

వరంగల్ క్రైం జులై 9 ప్రభాతవార్త



కోణార్క్ ఎక్స్ప్రెస్ రైల్లో గంజాయి తరలిస్తున్న నలుగురు బృందంను వరంగల్ ఆర్పిఎఫ్, డ్రగ్ కంట్రోల్ టీం అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుండి 8.7కేజిల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు బుధవారం వరంగల్ ఆర్పిఎఫ్ సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ట్రైన్ నెంబర్ 11020 భువనేశ్వర్ నుంచి ముంబై వెళ్తున్న కోణార్క్ ఎక్స్ప్రెస్ రైలులో డ్రగ్ కంట్రోల్ బృందం సీఐ సతీష్, ఎస్సై పూర్ణచందర్, ఆర్పిఎఫ్ ఏఎస్ఐ దుర్గాప్రసాద్, సిబ్బందితో కలిసి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో మహారాష్ట్ర ధైసర్ కు చెందిన కూలీ ఎండి అష్రఫ్ షేక్ (40), డోంగ్రి శాంతినగర్ కు చెందిన రహీం బాబన్ పటేల్ (30), ఉత్తర ప్రదేశ్, ప్రయాగరాజ్ జిల్లాకు చెందిన రాజు ఠాకూర్ (24), మహారాష్ట్ర రత్నగిరి దైసార్ కు చెందిన ప్రవీణ్ శ్యామ్ తవుడే (39) అనుమానాస్పదంగా కనిపించారు. వీరి వద్దనున్న బ్యాగులను తనిఖీ చేయగా అందులో 8.7 కిలోల ఎండు గంజాయి లభించడంతో వెంటనే గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారు.

## నూతన తహసిల్దార్ గా రాణి

నడికుడ, జులై 10, ప్రభాతవార్త:



నడికూడ మండల నూతన తహసిల్దార్ గా బుధవారం పి. రాణి పదవి బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందుతహసీల్దార్ గా పనిచేసిన రవీందర్ రెడ్డి బదిలీపై వెళ్లడంతో ఆమె నడికూడ కార్యాలయం లో బాధ్యతలు చేపట్టడం జరిగింది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాహసిల్దార్ రాణి కి కార్యాలయ సిబ్బంది పూల బోకెతో శుభాకాంక్షలు తెలిపారు.

## సీపీఐ మండల కార్యదర్శిగా వెంకటేష్

భూపాలపల్లి, జూలై09, ప్రభాతవార్త



సీపీఐ భూపాలపల్లి మండల కార్యదర్శిగా కుడుదుల వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం పట్టణంలో నాలుగో మహాసభ నిర్వహించగా ఈ ఎన్నిక జరిగింది. సహాయ కార్యదర్శులుగా తాళ్ల వైకుంఠం, మహ్మద్ ఖాజా, కార్యవర్గ సభ్యులుగా పెల్లి సతీష్, సూడిది రజిత, బిలుగు రవిరాజా, కౌన్సిల్ సభ్యులుగా అత్తిలి బాబు, బోయ రాజయ్య, పంగ ఇందిర, బొట్ల రాజయ్య, పుల్ల పవన్, కళ్యాణ్, భూమిక, రాజయ్యలను ఎన్నుకున్నారు. ఈ కమిటీని ఎన్నిక చేసిన జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్‌కు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా కుడుదుల వెంకటేష్ మాట్లాడుతూ మండలంలో ఉండే కార్మిక, కర్షక, ప్రజా ఆందోళన ఉద్యమాలను నిర్మించి ప్రజా సమస్యల పరిష్కారంకు కృషి చేస్తామని ప్రకటించారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలపై కార్మికులు పోరాడాలి

**బచ్చన్నపేట, జూలై 9 ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వ విధానాలపై కార్మికులు పోరాడాలని, కార్మిక సంఘాల నాయకుల పిలుపునిచ్చారు. బుధవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బచ్చన్నపేట మండలకేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు, రైతు సంఘం. వ్యవసాయ కార్మిక సంఘం, హమాలి సంఘం, ఆటో డ్రైవర్ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో సిఐటియు మండల కన్వీనర్ అన్నబోయిన రాజు, ప్రజాసంఘాల ఉద్యమ నాయకులు బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 రకాల చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్‌రోడ్లను కార్మికులకు వ్యతిరేకంగా తీసుకురావడం జరిగిందన్నారు. అలాగే ఎనిమిది గంటల పనిదినాన్ని 12గంటలకు పెంచడం కార్మికుల శ్రమకు గురి చేయడం సిగ్గుచేటు అన్నారు. రైతుల నల్లచట్టాలను తీసుకువచ్చి వ్యవసాయ కార్మికుల బడ్జెట్ను తగ్గించి ఈ దేశ



ప్రజలను ఆర్థికంగా నష్టపోయే విధంగా ప్రవర్తిస్తుంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కార్మిక సంఘాల నాయకులు రావుల రవీందర్‌రెడ్డి, మిన్నెలాపురం ఎల్లయ్య, ఇంజ ఎల్లయ్య, తాడెం రాములు, బాలరాములు, మన్నే లక్ష్మీ, కల్పన, గంధమాల మనోహర్, దండుగుల మురళి, గంధమాల నరసింహస్వామి, భావనలపల్లి పెంటయ్య, ఎలా కొమురయ్య, ఎర్ర కనకయ్య, పలు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తప్పనిసరిగా ఓటుహక్కు కలిగి ఉండాలి



**నర్మెట, జూలై 9 ప్రభాతవార్త :**

జిల్లాలో 18ఏళ్లు నిండిన ప్రతీపౌరుడు ఓటుహక్కు కలిగి ఉండేలా బిఎల్వోలు ఆదిశగా చైతన్యం చేయాలని ఆర్డిఓ గోపిరాం అన్నారు. బుధవారం మండలంలోని జెడ్‌పిఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో బిఎల్వోల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఓటర్ నమోదు ఎలాచేయాలి డబుల్ ఓటర్లు ఉంటే ఎలాతొలగించాలని అని పలు సూచనలు చేశారు. ప్రతీ బిఎల్ఓ చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కొత్త ఓటర్‌ను కూడా నమోదు చేసుకునేలా గ్రామాల్లో అవగాహన కల్పించవలసిన అవసరం బిఎల్ఓలపై ఉందన్నారు. సమావేశంలో నర్మెట తహసిల్దార్ మోహసిన్, తరిగొప్పుల తహసిల్దార్ మైపాల్‌రెడ్డి, నాయబ్ తహసిల్దార్ కురికాల వేణు, ఎమ్మార్ఐ సాయిబాబా, మాస్టర్ ట్రేనర్స్ నీలం వేణు, సురేందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రాజకుమార్, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**నర్మెట, జూలై 9 ప్రభాతవార్త :**

నర్మెట మండలకేంద్రానికి చెందిన బండరమేష్ తల్లి బండలక్ష్మీ గత పదిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న గంగం నరసింహారెడ్డి పార్టీ శ్రేణితో కలిసి కుటుంబాన్ని పరామర్శించి గంగం ట్రస్ట్ నుండి 50కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో ప్రజ్ఞాపురం శ్రీధర్, దేవులపల్లి భాగ్యలక్ష్మీ, గడ్డం మహేష్, ముక్కెర రాజేష్,తిరుపతి, కొట్టే బిక్షపతి, సాయిలు ఉన్నారు. టిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, సర్పంచులఫోరం మాజీ మండల అధ్యక్షుడు ఆమెడపు కమలాకర్ రెడ్డి, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నక్కలరవి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన బండ లక్ష్మీ, పులి మల్లమ్మ కుటుంబాలను పరామర్శించి బియ్యం అందజేశారు. వారి వెంట రామస్వామి, మాజీ ఉపసర్పంచ్ గోపుగోని శ్రీనివాస్, ఏనుగుల వేలంగిని, సుధాకర్, మహేందర్, మేకల రాజు, మల్లేష్ పాల్గొన్నారు.

## నూతన ట్రెజరీ అధికారిగా అన్వర్‌హుస్సేన్

**జనగామ టౌన్, జూలై 9 ప్రభాతవార్త :**



జనగామ జిల్లా నూతన ట్రెజరీ అధికారిగా ఎండి.అన్వర్ హుస్సేన్ (ఎఫ్.ఎ.సి) బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అన్వర్ హుస్సేన్ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషాను మర్యాద పూర్వకంగా కలిసి పూలబోకేను అందజేశారు.

## లైసెన్స్‌డ్ సర్వేయర్లుగా రాణించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

**జనగామ రూరల్, జూలై 9 ప్రభాతవార్త :**



సర్వేయర్లు పూర్తిస్థాయిలో శిక్షణ పొందాలని, సర్వేయర్లుగా రాణించినప్పుడే వృత్తికి గౌరవం లభిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తెలిపారు. బుధవారం జనగామ మండలం యశ్వంతపురం గ్రామంలోని క్రీస్తుజ్యోతి (సీబీఐటీ) ఇంజనీరింగ్ కళాశాలలో మే 26 నుండి ఈనెల 26వరకు నిర్వహిస్తున్న లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ శిబిరాన్ని ఏడి సర్వే అండ్ ల్యాండ్ కార్డ్స్ మన్యంకొండ, జనగామ ఆర్డీవో గోపిరామ్‌లతో కలిసి అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సందర్శించారు.ఈసందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ మాట్లాడుతూ సర్వేయర్లు పూర్తిస్థాయిలో శిక్షణ పొందాలన్నారు. సర్వేయర్లుగా రాణించినప్పుడే వృత్తికి గౌరవం లభిస్తుందని తెలియజేశారు. అనంతరం పక్కనేఉన్న ఖాళీ స్థలంలో ప్రాక్టికల్స్ నిర్వహించడంతో అదనపు కలెక్టర్ ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్న ప్రదేశాన్ని సందర్శించి సర్వేతీరును పరిశీలించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో గోపిరామ్, సర్వే ఏడి మన్యంకొండ, సర్వేయర్లుగా శిక్షణ పొందుతున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

## మహిళాశక్తి పథకాలకు విస్తృతంగా ప్రచారం చేయాలి



**జనగామ టౌన్, జూలై 9 ప్రభాతవార్త :**

మహిళాశక్తి పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. బుధవారం కలెక్టరేట్లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో ఇందిర మహిళా శక్తి పథకాల ప్రచారం కొరకు ఏర్పాటుచేసిన వాహనానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి వసంత ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా పచ్చజెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు చేపట్టిన ఇందిరా మహిళశక్తి పథకంతో ప్రభుత్వ అందించనున్న తోడ్పాటుతో ప్రతి మహిళ వివిధ వ్యాపార రంగాలను చేపట్టి సాధికారిత సాధించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అన్నారు.ఇప్పటికే రాష్ట్రంలో మహిళలు సంఘాలుగా ఏర్పడి బస్సులు, పెట్రోల్‌బంకు వంటి వ్యాపార రంగాలలో ముందడుగు వేశారని, సాధికారిత దిశగా కొనసాగుతున్నట్లు తెలియజేశారు. మహిళలు తలుచుకుంటే సాధించినది ఏమీలేదని తోడ్పాటు అందిస్తే తప్పకుండా రానిస్తారనేది ప్రభుత్వ ఉద్దేశంగా తెలియజేశారు. ఈ సమాచారాన్ని గ్రామ ప్రజలకు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వివరించేందుకు ఈ ప్రచార కార్యక్రమాలను చేపట్టినట్లు వివరించారు.

జనగామ వార్త

## విద్యార్థులకు స్పోర్ట్స్‌దుస్తులు అందించిన ఎస్ఐ భాస్కర్‌రెడ్డి



**బచ్చన్నపేట, జూలై 9 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం పోచన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో వరంగల్ జిల్లా మహేశ్వరంకు చెందిన ఎం.భాస్కర్‌రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వహిస్తు పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు, అసెంబ్లీ నిర్వహణకోసం యాంప్లిఫైయర్, మౌత్ పీస్ అందచేశారు. ఈ సందర్భంలో విద్యార్థులకు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే ప్రమాదాల పైన, సైబర్ సెక్యూరిటీపై అవగాహన కల్పించారు. కాగా, భాస్కర్‌రెడ్డి పాఠశాలలో ఎస్ఎ ఇంగ్లీషు బోదించే ఉపాధ్యాయుడి బంధువు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డివిఎల్ఎన్ మూర్తి, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఝాన్సీ, రత్నాదేవి, గిరీష్, మంజుల, అంజయ్య, బాల్‌రెడ్డి, యాదగిరి, రాజకుమార్, శశిధర్ రాజు, శిరీష, కరుణాకర్, నాగేశ్వర్ ఉన్నారు.

## పనిగంటల పెంపుపై జీపీ కార్మికుల నిరసన



**తరిగొప్పుల, జూలై 9 ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు ములుగు రాంనారాయణ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం జారిచేసిన పనిగంటల పెంపు జిఓను రద్దు చెయ్యాలని కోరుతూ తరిగొప్పుల మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపి అట్టి జిఓ కాపీని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రాంనారాయణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల రోజువారీ పనిగంటలను 8 గంటల నుండి 10గంటలకు పెంచడం వల్ల పెట్టుబడి దారులకు,కార్పొరేట్లకు లాభాలు చేకూరడం తప్ప కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేదని, దీనిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ జిల్లా సభ్యుడు నారోజు రాంచంద్రం, జాగిరు రాజ కొమురయ్య, జల్లి సిద్ధిరాములు, సాంబయ్య, మైసయ్య, సరిత, సతీష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళల అభివృద్ధి

**బచ్చన్నపేట, జూలై 9 ప్రభాతవార్త :**



మహిళల ఆర్థిక అభివృద్ధికోసం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే కృషి చేస్తుందని కాంగ్రెస్‌పార్టీ మహిళ మండల అధ్యక్షులు భాగ్యలక్ష్మీ అన్నారు. బుధవారం లింగంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళశక్తి ఉత్సవాలు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి రచన మండల సమైక్య అధ్యక్షురాలు పచ్చిమడ్ల స్వప్న సిసి నర్సింహులు, గ్రామపంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ మహిళమండలి అధ్యక్షులు భాగ్యలక్ష్మీ, వి.ఓ.అధ్యక్షులు లావణ్య, స్వప్న, వి.ఓ.ఎలు సంధ్యారాణి, అమృత, అన్ని సంఘాల అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ గురిజాల పాఠశాలకు డెస్కులు బహుకరణ



నర్సంపేట, జులై 9, ప్రభాతవార్త

జడ్పిహెచ్ఎస్ గురిజాల విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం అదే గ్రామానికి చెందిన కల్వచర్ల వారి కుటుంబం డెస్కలను పాఠశాలకు బహుకరించారు. గురిజల గ్రామానికి చెందిన డాక్టర్ కల్వచర్ల వేదా చారి కష్టించి చదువుకొని గొప్ప డాక్టర్‌గా ఎదిగి ప్రజలకు సేవ చేశాడని తన ఇంటర్మీడియట్ విద్యార్థిగా ఉన్నప్పుడే క్యాన్సర్ బారిన పడ్డప్పటికీ ఆ వ్యాధిని ఎదిరిస్తూ అచంచల విశ్వాసంతో పట్టుదలతో చదువుకొని తన జీవిత ఆశయమైన వైద్య వృత్తిని చేపట్టడానికి ఎంసెట్లో మంచి ర్యాంకును సాధించి వైద్య విద్యను అభ్యసించారన్నారు. ఆ తదనంతరం క్యాన్సర్ మహమ్మరి తన దేహాన్ని ఛిద్రం చేస్తున్న మొక్కవోని ధైర్యంతో ఎంబీబీఎస్‌ని పూర్తిచేసి ఆదర్శంగా నిలిచాడన్నారు. డాక్టర్ వేదా చారి సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ సివిల్ సర్జన్‌గా ఉద్యోగ నియామకం పొంది ప్రజలకు వైద్య సేవలు అందించారన్నారు. తన కుమారుని జ్ఞాపకార్థం తల్లిదండ్రులు కల్వచర్ల కృష్ణమాచారి విజయ దంపతులు సోదరీమణులు రూప సుధీర్, సరస్వతి రాజశేఖర్‌లు జెడ్పిహెచ్ఎస్ గురజాల పాఠశాలకు 20 డెస్కలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈ. చంద్రశేఖర్, ఎంఎ సాదత్, ఏ, చంద్రకళ, ఎం. నాగమణి, ఎండి రాయబోస్, వీ. రవికుమార్, బి. రవీందర్, బి. రమేష్, ఎం. రాజేష్, సిహెచ్ సంతోష్, జీ. రమేష్, కే. రాహుల్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను కేంద్రం విడనాడాలి



నర్సంపేట, జులై 9, ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను విడనాడి దేశంలోని సబ్బండ వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విద్య ఉద్యోగాలలో ప్రజలను నిర్లక్ష్యం చేస్తూ పరిపాలన కొనసాగిస్తున్న బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడకుంటే రాబోయే రోజుల్లో ప్రజలే బిజెపికి గుణపాఠం చెబుతారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం ఇటుకలపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం వామపక్షాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు గడిచిపోతున్న గడిచిన 75 సంవత్సరాలలో అనేక పోరాటాలు ఉద్యమాలు చేసి సాధించుకున్నటువంటి కార్మిక చట్టాలను ఈ ప్రభుత్వం మొత్తం రద్దు చేసి అన్ని చట్టాలను కలిపి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్, మొగిలి, సిపిఎం మండల నాయకులు పెండ్యాల సారయ్య, ఎస్కే అన్వర్, నీరటి బాల కొమురు, ఇండ్ల కోమ్మాలు, ఆగారపు విజయబాబు, దేశిని రాములు, ఆవ రణధీర్, వేల్పుల రవి, గర్వందుల రఘు, నరసింహ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ప్రయివేట్ పాఠశాలలో అధిక ఫీజులు తగ్గించాలి

నర్సంపేట, జులై 9, ప్రభాతవార్త

ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు తగ్గించాలని బిఆర్ఎస్వి కన్వీనర్ వినయ్ అన్నారు. బుధవారం నర్సంపేట ఎంఈఓకి నర్సంపేట నియోజకవర్గం బిఆర్ఎస్వి కన్వీనర్ సదరం వినయ్, నర్సంపేట పట్టణ బిఆర్ఎస్వి అధ్యక్షులు దేవోజు హేమంత్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు మరియు పుస్తకాల అమ్మకాలు చేస్తున్న పాఠశాలలను గుర్తించి వాటిని అరికట్టాలన్నారు. నర్సంపేటలో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన ప్రైవేట్ స్కూల్స్ మరియు వాటి నుండి కో బ్రాంచ్ ఇతర స్కూల్స్ నియమించుకొని పేద విద్యార్థుల నుండి అధిక మొత్తంలో ఫీజులను వసూలు చేస్తూ ఆర్జెస్ట్ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతూ, ప్రైవేట్ స్కూల్లో కనీస వసతులు లేక కనీస సౌకర్యాలు లేక సరైన ఫ్యాకల్టీ లేక సరైన ఆట గ్రౌండ్ లేక ఫైర్ సేఫ్టీ లేక, ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతూ, విద్యార్థులు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌లు పాఠశాలలోనే కొనాలని అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ, విద్యను వ్యాపారంగా చేస్తూ సామాన్య ప్రజలను మోసగిస్తున్న పరిస్థితి నర్సంపేటలో నెలకొంది అని అన్నారు. కాబట్టి ఇలాంటి విషయాలను ఎంఈవో గుర్తించి విద్యార్థులకు న్యాయం చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నాయకులు కొలిపాక రవితేజ, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.



# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి




నర్సంపేట, జులై 9, ప్రభాతవార్త

నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని వివిధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నర్సంపేట పట్టణంలో ఆల్ ట్రేడ్ యూనియన్ సీఐటియు, బిఆర్‌టియు, ఏఐటియుసి, ఏఐఎఫ్‌టియు న్యూ, ఐఎఫ్‌టియు, టియుసిఐ సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు కూడలి నుండి జయలక్ష్మి సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఏఎఫ్టియూ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌టియు న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మోడం మల్లేశం, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఇసంపెల్లి బాబు, ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి గుంపెల్లి మునీశ్వర్, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పంజాల రమేష్, హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నో త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్లాను కార్పొరేట్ శక్తులకు బడా పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా కార్మిక చట్టాల సవరణ చేయడం సరికాదని రోజుకు ఎనిమిది గంటల పని విధానానికి స్వస్తి పలికి 10గంటల పని చేయాలని చెప్పడం కార్మిక వర్గాన్ని శ్రమదోపిడికి గురి చేయడమని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని రైతులపై బలవంతంగా రుద్దుతున్న నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ అధ్యక్షురాలు లలిత, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గడ్డం సమ్మయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు హన్మకొండ శ్రీధర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లలో......:** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుదవారం మండల కేంద్రంలోని దుకాణాల సముదాయాలతో పాటు చిరు వ్యాపారస్తులు బంద్ పాటించారు. కేంద్ర ప్రభుత్వం పాత చట్టాలను రద్దు చేసి కొత్త చట్టాలకు శ్రీకారం చుట్టడంతో ఆచట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాలకు వ్యతరేకంగా చేసిన చట్టాలను వెంటనే రద్దు చేయాలని కోరుతూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణకు వినతిపత్రాన్ని అందజేయడంతో పాటు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి, సిఐటియు వివిధ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని పివోడబ్ల్యూ స్త్రీ సంఘటన మహిళా అధ్యక్షురాలు మోడెం శ్రీలత అన్నారు. మండలంలోని గిర్నిబావిలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను గిర్నిబావిలో ఉమ్మడిగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంలో మోడి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తున్నారన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్నారన్నారు. కార్మికులకు కనీస వేతనం 26వేలు చెల్లించాలన్నారు. 282 జీవోను రద్దు చేయాలన్నారు. 8గంటల పనిదినాలను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో భూమ అశోక్, కడారి సురేష్, చిరంజీవి, కుమారస్వామి, పోషాలు, అజయ్, రవికుమార్, రాజేష్, జక్కుల తిరుపతి, బొల్ల కొమురయ్య, బోల్ల సాంబయ్య, పుచ్చకాయల కృష్ణారెడ్డి, రామకృష్ణగౌడ్, నాగెల్లి కొమురయ్య, పుట్టపాక రాజేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....:** మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుండి హైస్కూల్ సెంటర్ వరకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని దేశవ్యాప్త సమ్మెలో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కందిక చెన్నకేశవులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నమిండ్ల స్వామి, మనుబోతుల మల్లయ్య, బొడ్డుపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ కి అతి ఉత్కృష్ట

## సేవా పథకం

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

గత 34 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలందిస్తున్న భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ అంగోత్ నరేష్ కుమార్ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అందించే అతి ఉత్కృష్ట సేవా పతకానికి ఎంపికయ్యారు. పోలీసు శాఖలో 1991లో ఎస్సై గా ఎంపికయిన నరేష్ కుమార్ అంచలంచెలుగా ఎదిగారు. 2006లో సీఐగా పదోన్నతి పొందారు. 2017లో డీఎస్పీగా ప్రమోషన్ పొంది, మహబూబాబాద్, మామునూర్ ఏసీపీ గా విధులు నిర్వర్తించారు. 2023 లో అడిషనల్ ఎస్పీ గా పదోన్నతి పొంది, ఖమ్మం పోలీసు కమిషనరేట్ లో అడిషనల్ డీసీపీగా విధులు నిర్వర్తించారు. తాజాగా భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ గా విధులు నిర్వహిస్తున్నారు. సమర్థవంతమైన ఇన్వెస్టిగేషన్ తో నిందితులకు



జీవిత ఖైదు పడే విధంగా కృషి చేయడంతో నరేష్ కుమార్ ని ప్రభుత్వం ఈ పథకానికి ఎంపిక చేసింది. ఇంతకు ముందు నరేష్ కుమార్ సేవా పథకం, కఠిన సేవా పథకంతో పాటు, ప్రెసిడెంట్ గ్యాలంటరీ మెడల్ ను అందుకున్నారు. తాజాగా అతి ఉత్కృష్ట సేవా పథకానికి ఎంపికైన అదనపు ఎస్పీ నరేష్ కుమార్ ని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అభినందించారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## కేటీఎస్ సేన నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా అరవింద్

### నియామక పత్రాన్ని అందజేసిన వీసం భరత్ రెడ్డి

గణపురం జూలై 9 ప్రభాతవార్త



మండలంలోని బస్వరాజుపల్లి గ్రామానికి చెందిన మిట్టపెల్లి రవీందర్ ను భూపాలపల్లి నియోజకవర్గం కేటీఆర్ సేన ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగాని మనోహర్ ఆదేశాల మేరకు కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు వీసం భరత్ రెడ్డి ఆధ్వర్యంలో భూపాలపల్లి నియోజకవర్గ కెటిఆర్ సేన ప్రధాన కార్యదర్శిగా మిట్టపెల్లి అరవింద్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని అన్నారు. ఈ మేరకు నియమక పత్రాన్ని రవీందర్ కు అందజేశారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ... నా ఎన్నికకు సహకరించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డికి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గండ్ర జ్యోతికి, రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్ కి, జిఎంఆర్ఎం ట్రస్టు చైర్మెన్ రాష్ట్ర నాయకులు గండ్ర గౌతమ్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డికి, నియోజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావు, చిట్యాల మండల కెటిఆర్ సేన అధ్యక్షులు తిరపతి, మాజీ కౌన్సిలర్ బేతోజు భరత్ చారి, యూత్ నాయకులు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని నిరసన

గణపురం జూలై 9 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి దారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలి చేసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని బుధవారం గణపురం మండల కేంద్రంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం. జిల్లా కార్యదర్శి ప్రీతీ, ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిరసన కార్యక్రమాలతో దిగిరాకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. సిఐటియు గణపురం మండల శాఖ కార్యదర్శి . రవి, మల్లేష్ మునీర్ పాషా,, కర్క. రాజమోలి, శ్రీదేవి, విజయ, అనూష,, రమా, ఆశ వర్కర్లు రమా, సాఫియా,, విజయ, శోభ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాస్యత, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

గార్ల,జూలై9,ప్రభాతావార్త:

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ ఎకానమిపై ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రిన్సిపల్ ఐ వి రాజకుమారి, డిజిటల్ ఎకానమి కౌన్సిలర్ భూక్య హరిప్రసాద్, భూక్య భాస్కర్, కాంపెల్లి అమర్నాథ్‌లు మాట్లాడుతూ ఆడపిల్లలకు సుకన్యపథకం, ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి సురక్షయోజన, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల విశిష్టతను తెలిపారు. విద్యార్థులు సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని, స్మార్ట్‌ఫోన్‌లో అనవసరమైన చాటింగ్ చేయరాదని, గేమ్స్ డౌన్‌లోడ్ చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ వేములు రవీందర్, అధ్యాపకులు ప్రసాదరావు, శ్రీనివాస్, చాంప్ల, లక్ష్మాలాల్, జోగ్యనాయక్, సోమన్న, సత్యనారాయణ, నాగేశ్వరరావు, రాంబాబు, సుజాత, రాకేష్, వెంకటరమణ, సిబ్బంది తాజుద్దీన్, రాజశేఖర్, సత్యనారాయణ, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఊరించే మేఘమా.. వర్షం జాడెక్కడా?

### -ఊరించే మేఘమా.. వర్షించు

చిన్నగూడూరు,జూలై9,ప్రభాతవార్త:

కార్తెలన్ని వెళ్తుంటే ఊరించే మేఘాలు వర్షాన్ని ఇవ్వక చల్లటి గాలిని వీస్తూ కొద్దిసేపు ఊరించి మళ్లీ వర్షం జాడలేకుండా పోయింది. చిన్నగూడూరు మండలకేంద్రంలో ఉదయం నుండి సాయంకాలం వరకు నల్లటి మబ్బులు చేసి ఇప్పుడా అప్పుడా అన్నట్లు వర్షం పడేలా చేస్తూ కనిపించని గాలిలాగా మేఘాలు కూడా మాయమైపోతున్నాయి. ఆకాశం వైపు రైతన్న ఆశగా వర్షం పడుతుందా అని వేయి కన్నులతో ఎదురుచూస్తున్నాడు. ఈ మధ్య కురిసిన కొద్దిపాటి వర్షానికి చెలకల్లో విత్తనాలు వేసి వర్షం కోసం అన్నదాతలు దిగాలుగా ఎదురుచూస్తున్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఆలోచన వెనక్కి తీసుకోవాలి

### కేటీపిపిలో సార్వత్రిక సమ్మెలో భాగంగా ఇంజనీర్లు, ఉద్యోగుల, కార్మికుల నిరసన

గణపురం జూలై 9 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం కార్మిక లోకానికి గొడ్డలి పెట్టు లాంటిదని4 లేబర్ కోడ్ లు తెస్తే కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆలోచన వెనక్కి తీసుకోవాలని ఇంజనీర్ల అసోసియేషన్ నేతలు ఉద్యోగ సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా జాతీయ విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యచరణ సమితి( ఎన్ సి సి ఓ ఈ ఈ ఈ) తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీ ఏపీ ) పిలుపు మేరకు కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ మెయిన్ గేటు ముందు విద్యుత్ ఇంజనీర్లు ఉద్యోగులు, కార్మికులు పనులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం



అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ చర్యలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కేటీపీపీ లో పనిచేస్తున్న 2 వేల మంది ఉద్యోగులు కార్మికులు విధులు బహిష్కరించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఒక్కరోజు విధులను బహిష్కరించారు. పవర్ ఎంప్లాయిస్ జేఏసీ లో మొత్తం 22 సంఘాలు నాయకులు ఉద్యోగులు నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్ లో డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ల ప్రైవేటీకరణ చేసే విధివిధానాలను వెంటనే వెనక్కి తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు ఈ నిరసనలో భాగంగా దేశవ్యాప్తంగా ప్రతి సర్కిల్ డివిజనల్ కార్యాలయాల్లో , జనరేటింగ్ స్టేషన్ల ముందు దాదాపు 27 లక్షల మంది విద్యుత్ ఉద్యోగులు పాల్గొనడం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి 4 లేబర్ కోడ్స్ తీసుకువస్తే అది కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఈ సందర్భంగా అన్నారు ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ నుండి 1104 యూనియన్ 327 యూనియన్ , 1535 యూనియన్, తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ తెలంగాణ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్(టీజీపిఈఏ), తెలంగాణ పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్(టీఎస్ ఈ ఏ ఈ ఏ ), ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్, బిసి అసోసియేషన్, ఓసి అసోసియేషన్, ఆర్టిసన్ జేఏసీ, అకౌంట్స్ అసోసియేషన్, కెమిస్ట్ అసోసియేషన్, ఏఐటియుసి హెచ్ 64 తదితర సంఘాలు పాల్గొన్నాయి.

## నేడు సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలు

### హాజరుకానున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దంపతులు

గణపురం జూలై 9 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీ దత్తాత్రేయ సహిత సాయిబాబా దేవాలయంలో నేడు గురువారం గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించనున్నారు. ఉదయం ప్రభాత సేవ కాగడ హారతి ఉ 6గంటలకు శ్రీసాయినాథునికి మంగళస్నానం సంస్థానపూజ. మహాన్యాస పూర్వక ఏకాదశ, రుద్రాభిషేకము, అష్టోత్తర శతనామార్చన, సహస్రనామార్చనలు మధ్యాహ్నం 12 గంటలకు ఆరగింపు మధ్యాహ్న హారతి, తీర్థప్రసాద వితరమధ్యాహ్నం 1 గంటకు అన్నప్రసాద వితరణ. సాయంత్రం 6:15సంధ్య హారతి8:45!!గలకు శేజ హారతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు వినయ్ తెలిపారు. గురు పౌర్ణమి వేడుకలకు ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మా దంపతులు హాజరుకానున్నట్లు అర్చకులు తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## ఎరువులు,పురుగు మందుల షాపుల్లో ఆకస్మిక తనిఖీలు

బయ్యారం,జూలై9,ప్రభాతవార్త:



మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రాంజీ, తహశీల్దారు నాగరాజు, ఎస్సై తిరుపతిల ఆధ్వర్యంలో బుధవారం పలు ఎరువుల, పురుగుమందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని సన ఫర్టిలైజర్స్, శ్రీరామ ఫర్టిలైజర్స్ విత్తన షాపులకు సంబందించి ఎరువుల గోదాములను పరిశీలించారు. షాపుల్లోని బిల్లులు, స్టాక్ రిజిస్టర్, ఈపాస్ మెషిన్, స్టాక్‌బోర్డులను తనిఖి చేశారు. ప్రతి రోజు స్టాక్ రిజిస్టర్, ఈపాస్ మెషిన్‌లను అప్‌డేట్ చేయాలని, రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని ఆదేశించారు. ఎరువులు, విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఏఈవో అఖిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారంలో సీతక్క జన్మదిన వేడుకలు

బయ్యారం,జూలై9,ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రంలో స్థానిక కోదండరాం ఫంక్షన్ హాల్లో సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి నాయకులకు తినిపించారు. తిరుమల ప్రభాకర్‌రెడ్డి, భూక్య ప్రవీణ్‌నాయక్, రామునాయక్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, మంగిలాల్, రవినాయక్, రమేషఖ్, నర్సయ్య, ఉపేందర్, సుధాకర్, కృష్ణ, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమ్మెకు సంఘీభావం తెలిపిన ఎల్ఐసి ఉద్యోగులు

**-కొత్త పెన్షన్‌ను రద్దుచేసి**

**పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలి**

మహబూబాబాద్ టౌన్,జూలై9,ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశంలోని కార్మిక సంఘాలు ఒకరోజు సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడంతో బుధవారం మహబూబాబాద్ జీవితబీమా సంస్థ ఉద్యోగులు సంఘీభావం తెలిపి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని అన్నారు. కనీస వేతనం రూ.25వేలుగా నిర్ధారించాలని కోరారు. ఈ సమ్మెలో బ్రాంచ్ అధ్యక్షులు మల్లేశం, కార్యదర్శి మోహన్‌రెడ్డి, రేగళ్ల శ్రీనివాస్, నవీన్‌కుమార్, బాలకిషన్, యాకుబ్‌అలీ, రామలింగం, చేతన్, రామకిషన్, సిఐటియు నాయకులు, ఏజెంట్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.




## మా లీడర్‌ను వ్యక్తిగతంగా దూషిస్తే ఖబర్ధార్

**-బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించిన ప్రవీణ్‌నాయక్**

బయ్యారం,జూలై9,ప్రభాతవార్త:



పాలనా పరంగా ప్రతిపక్ష పార్టీ అధికార పార్టీని విమర్శించడంలో తప్పులేదని వ్యక్తిగత దూషణలతో నిత్యం వాట్సప్‌లలో చెక్కర్లు కొడుతూ మా నాయకుడి మనోభావాలను దెబ్బతీస్తే ఖబర్ధార్ అంటూ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ హెచ్చరించారు. బుధవారం స్థానిక కోదండరాం ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు అధికారంలో ఉన్నన్ని రోజులు సీతారామ ప్రాజెక్టు ద్వారా బయ్యారం చెరువుకు నీటిని తీసుకొచ్చేందుకు ఏం చేశారని, ని డీపీఆర్ ఎక్కడ పెట్టావని మాజీ ఎమ్మెల్యే హరిప్రియను ప్రశ్నించారు. సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి బయ్యారం మండల అభివృద్ధికి 30కోట్ల నిధులు తీసుకొచ్చారన్నారు. దుమ్ముగూడెం ప్రాజెక్టు నుండి నీటిని తీసుకొచ్చేందుకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో ముఖ్యమంత్రిని, ఇతర శాఖల మంత్రులను కలుస్తూ వినతిపత్రాలు ఇస్తున్నామన్నారు. రైతులకు రెండు పంటలకు నీరందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందని బిఆర్ఎస్ నాయకులు అవాకులు చెవాకులు పెలితే సహించేది లేదని పద్ధతి మార్చుకోవాలని లేనియెడల తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రామునాయక్, సుధాకర్‌నాయక్, రవినాయక్, బోడ రమేష్‌నాయక్, ఉపేందర్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలసాగుపై దృష్టిసారించాలి

**-జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ శాఖ అధికారి మరియన్న**

మహబూబాబాద్ అగ్రికల్చర్,ప్రభాతవార్త:



బోర్ల కింద అయిల్‌ఫామ్, పండ్లతోటలు, కూరగాయాలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు, ప్రత్యమ్నాయ పంటలు సాగుచేయాలని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్న అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నేడు జిల్లాలోని అన్ని మండలాల్లో గురువారం ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటే ఆయిల్‌ఫామ్ మెగా ప్లాంటేషన్ మేళా ప్రొగ్రాంను నిర్వహిస్తున్నామని రైతులు పెద్దఎత్తున హాజరుకావాలని కోరారు. ఆయిల్ ఫామ్ వలన నూనె రూపంలో 2వేల కిలలో దిగుబడి వస్తుందన్నారు. దేశియంగా ఉత్పత్తి డిమాండ్‌కు తగ్గట్టు లేదని విదేశాల నుండి వంట నూనెను లక్ష కోట్ల రూపాయల విదేశి మారకద్రవ్యాన్ని ఖర్చుచేసి ప్రతి ఏటా దిగుమతి చేసుకుంటుందని, వంటనూనెల ఉత్పిత్తి పంచే క్రమంలో ఆయిల్‌ఫామ్ సాగును ప్రభుత్వం చేపట్టి పలు రాయితీలను ఎకరానికి మొక్కలపై బిందు సేద్యంపై అంతర పంటల సాగుపై యాజమాన్యానికి రూ.50వేల రాయితీ ప్రొత్సహాలు అందిస్తుందన్నారు. అకాల వర్షాలు, గాలులు, వడగళ్ల వలన పంటలకు నష్టం జరిగే అకాశం ఉందని, మార్కెట్‌లో వరి ఉత్పత్తులు ఎక్కువగా ఉన్నాయని వరి, పత్తి, మిరప పంటల సాగుకు విత్తన దగ్గర నుండి కూలీల ఖర్చు ఎక్కువ అన్నారు. ఆయిల్ ఫామ్ పంటలకు ఎలాంటి నష్టం జరుగదని ఈ పంటకు చీడపీడల బెడద తక్కువ అన్నారు. రవాణా, మార్కెట్, ప్రాసెసింగ్ సౌకర్యాలు, గిట్టుబాటు ధర కలిగిన పంట ఆయిల్‌ఫామ్ తోటలను 5ఎకరాలకు బార్యభర్తలు ఇద్దరు చూసుకోవచ్చన్నారు. కూలీలు అవసరం లేదని, పురుగు మందులు, ఎరువులు వాడకం చాలా తక్కువ తద్వారా మేలైన వాతావరణం, కాలుష్యరహిత మంచి గాలి, నీరు, భూసారం, సేంద్రియ పదార్థం పెరుగుతుందన్నారు.

**మహబూబాబాద్ వార్త**

మహబూబాబాద్, తొర్రూరు

## ఘనంగా వడ్డెబోయిన శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

మహబూబాబాద్ టౌన్,జూలై9,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా ఉద్యోగ జెఏసి చైర్మన్, టిఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ జన్మదిన వేడుకలను బుధవారం ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉద్యోగుల సమస్యల కోసం నిరంతరం కృషిచేస్తున్న శ్రీనివాస్ ఆయురారోగ్యాలతో జీవించాలని ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సునిల్, రోహిత్‌కుమార్, సురేష్, రంజిత్, నాగార్జున, వెంకటేశ్వర్లు, శంకర్, గోపినాథ్, అజయ్, కోటిరెడ్డి, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వడ్డెబోయిన శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా ఆత్మీయ మిత్రులు ఘనంగా సన్మానించారు.

## కార్మికుల పాలిట శాపంగా మారిన లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలి

గార్ల,జూలై9,ప్రభాతవార్త:

కార్మికుల పాట శాపంగా మారిన నాలుగు లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో వామపక్ష పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నెహ్రూసెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు, త్యాగాలతో సాదించుకున్న 29కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు. ఈ లేబర్‌కోడ్‌ల వెనుక కార్మికుల జీతాలు తగ్గింపు, పనిభద్రత లేకపోవడం, పర్మినెంట్‌ను రద్దుచేసి కాంట్రాక్ట్‌వ్యవస్థను కొనసాగించడం, సంఘాల ఏర్పాటుకు నిషేదం, సమ్మెలకు అనుమతి నిరాకరణ వంటి నిర్ణయాలతో కార్మికుల పొట్ట గొడుతున్నారని మండిపడ్డారు. ఓ వైపు మనువాద విధానాలను, మరోవైపు సరళీకరణ విధానాలను ఏకకాలంలో అమలుచేయడం ద్వారా దేశంలో అంతరాలు అత్యంత వేగంగా పెరుతున్నాయన్నారు. లేబర్‌కోడ్‌లను అమలు చేయడం కోసం 282జీవోను తీసుకొచ్చి 10గంటల పని విధానాన్ని రద్దు ప్రయత్నాలను కార్మిక వర్గం గట్టిగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కందునూరి శ్రీనివాస్, కట్టెబోయిన శ్రీనివాస్, అలువాల సత్యవతి, గంగావత్ లక్ష్మణ్, సక్రు, అప్పిరెడ్డి, వీరస్వామి, నీలాదేవి, వెంకటేశ్వర్లు, నాగమణి, రమ, రాజారావు, ఎల్లయ్య, మౌనిక, రామకృష్ణ, దాసు, పద్మ, అనిత, మల్లయ్య, సర్వర్, దస్తగిరి, కొండయ్య, వెంకన్న, మనోహర్, బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

*నెల్లికుదురు,జులై 9, ప్రభాతవార్త*



కార్మిక వ్యతిరేక లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని,డ్రైవర్‌లను గిగ్ కార్మికులలో చేర్చొద్దని,కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరటామే రాజీలేని మార్గమని సిఐటియు,ఏఐటియుసీ,ఐఎఫ్టియు,బిఆర్‌టియు ప్రజాసంఘాల నాయకులు అన్నారు.మంగళవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో బాగంగా మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్లో అయా సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు.అనంతరం సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ....కార్మిక వ్యతిరేఖమైన నాల్గు లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని,అంగన్‌వాడీ,అశా వర్కర్లలతోపాటు వివిధ రంగాల్లో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలన్నారు.డ్రైవర్‌లను గిగ్ కార్మికులలో చేర్చవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇ సైదులు,నాగన్న,డ్రైవర్ల సంఘం ప్రతినిధులు సూదగాని ఉపేందర్,నరేడ్ల రాము,దేశగాని రమేష్,తోట యాకయ్య, వీరలక్ష్మి,పద్మ,సరోజ,శ్రీదేవి,సునిత,విజయ,మంజుల,సుగుణ,మహేశ్వరీ, కవిత,ఆదిలక్ష్మి,స్వరూప,బొల్లం ఎల్లయ్య, హన్మంతు, సురేష్, ఎల్లయ్య, పుల్లయ్య,ఐలేష్,శ్రీను,వెంకన్న,కౌంసల్య,సునిత తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను కాపాడుకోవాలి

### సిపిఎం జిల్లా నాయకులు గుణగంటి మోహన్

*నర్సింహులపేట.... జులై 9 ప్రభాతవార్త...*




కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అరాచక విధానాలకు వ్యతిరేకంగా పోరాడే కార్మిక చట్టాలను కాపాడుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు గునుగంటి మోహన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె సందర్భంగా ర్యాలీ నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ రమేష్ బాబుకు అందజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను ప్రభుత్వాలు అణిచివేయడం జరుగుతుందని అటు వ్యవసాయ రంగాన్ని వ్యవసాయ అనుబంధ ఉపాధిహామీ రంగాన్ని దెబ్బతీసే విధంగా పార్లమెంటు నిర్ణయాలు చేస్తున్నారని ఆరోపించారు కార్మికులందరూ ఐక్యంగా ఉండి కార్మిక చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో కుల వివక్ష పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి మందులయాకు గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి హరినాయక్ కూలి సంఘం నాయకులు ఎనగాళ్ల సోమిరెడ్డి భవన నిర్మాణ కార్మికులు ఉస్మాన్ అంగన్వాడి కార్మికులు సమ్మెట లలిత శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అలసత్వంతోనే ఆలయ అధికారులపై దాడులు

*నర్సింహులపేట,జులై09... ప్రభాత వార్త..*



అలసత్వంతోనే ఆలయ అధికారులపై దాడులు జరుగుతున్నాయని భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్జుల సూర్యప్రకాష్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.బుధవారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ..భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి సంబంధించిన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతం పురుషోత్తయపట్నంలో ఉన్న ఆలయ భూముల ఆక్రమణలను అడ్డుకునేందుకు వెళ్లిన ఆలయ ఈఓ రమాదేవిపై గ్రామస్తులు దాడి చేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు.ఆమె స్పృహతప్పి పడిపోవడం బాధాకరమన్నారు.భద్రాచలం రామాలయానికి చెందిన 889 ఎకరాల భూమి చాలా కాలంగా ఆక్రమణకు గురైందని ఈ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు దేవస్థానానికి అనుకూలంగా తీర్పు ఇచ్చిందని ఆలయ భూములకు సంబంధించి దేవస్థానానికి పట్టాదార్ పాస్ పుస్తకాలు కూడా వచ్చాయని అన్నారు.ఈ క్రమంలో నిర్మాణాలు చేపట్టొద్దని అడ్డుకునేందుకు వెళ్లిన ఆలయ ఈవోపై కర్రలతో దాడి చేయడం అమానుషమన్నారు.ఈ ఘటనపై ముఖ్యమంత్రి మరియు దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రి స్పందించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆరోగ్య సిబ్బందిని రెగ్యులర్ చేయాలి

*తొర్రూరు జూలై 9 ప్రభాతవార్త*

జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం) కింద కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బందిని రెగ్యులర్ చేయాలని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నిరసన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బంది సేవలను క్రమబద్ధీకరించాలన్నారు. 2018లో 510 జీవో ద్వారా నష్టపోయిన ఎన్ హెచ్ ఎం అన్ని కేటగిరీల ఉద్యోగులందరికీ బేసిక్ పే అమలు చేయాలన్నారు.కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన వారికి రూ.10 లక్షల బెనిఫిట్ అందించాలన్నారు.ఏజెన్సీ వ్యవస్థ రద్దు చేసి ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలన్నారు.మహిళా ఉద్యోగులకు 180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలన్నారు. నాయకులు బి. శోభ, బి.ప్రేమలత, కె.శారద, సృజన,డి.జ్యోత్స్న,నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల కోసం పోరాడి సాధించింది కమ్యూనిస్టులే

*వైరా,జులై09,ప్రభాతవార్త:*

హక్కుల కోసం పోరాడి సాధించింది కమ్యూనిస్టులేనని కమ్యూనిస్టుల పోరాట పలితంగానే సంక్షేమ పధకాలు అమలమవుతున్నాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. అధికారం లేకపోయినా ప్రజల పక్షాన నికరంగా పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేసేది కమ్యూనిస్టులేనన్నారు. వైరా మండలం సిపిఐ 17వ మహాసభ బుధవారం మిట్టపల్లి రాఘవరావు, అమరనేని పరశురాంలు అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా వైరాలో జరిగింది. సభకు ముఖ్య అతిధిగా హాజరైన సురేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్యం అనంతరం ప్రజల కోసం పోరాడిన చరిత్ర సిపిఐ సొంతమని అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే ఆంగ్లేయులపై తిరుగుబాటు చేసి సంపూర్ణ స్వాతంత్ర్యానికి కమ్యూనిస్టులు పిలపునిచ్చారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో భూమి, భుక్తి, విముక్తి కోసం మహత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని నిర్వహించిందని ఈ పోరాటంలో నాలుగు వేల మంది అమరులు బలయ్యారని ఆయన తెలిపారు. గతంలో బ్యాంకుల జాతీయరణ, భూ పంపిణీ లాంటి వాటిని సాధించామని ఇటీవల కాలంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, సమాచార హక్కు చట్టం,పింఛన్‌ల పెంపుదల సాధించడం జరిగిందన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే కార్మికులకు, కర్షకులకు హక్కులు సాధించబడ్డాయని అన్నారు. వందేళ్ల పోరాట క్రమంలో చారిత్రక పోరాటాలకు నాయకత్వం వహించిన కమ్యూనిస్టు పార్టీకి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గణనీయమైన బలం కలిగి అటు బిజెపి మతతత్వానికి ఇటు బూర్జువా పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం సాగిస్తుందని సురేష్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీతో సిపిఐది ఎన్నికల అవగాహన మాత్రమేనని ప్రజలకు అమలు చేయాల్సిన సంక్షేమ పధకాల కోసం జరిగే పోరాటంలో రాజీ లేదని ఆయన స్పష్టం చేశారు. సిపిఐ జిల్లా మహాసభలు 19,20 తేదీల్లో మధిరలో జరగనున్నాయని, 600 మంది ప్రతినిధులు మహాసభలకు హాజరుకానున్నారని సురేష్ తెలిపారు. శత సంవత్సర ఉత్సవ ముగింపు సభ డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనుందని, ఈ సందర్భంగా ఐదు లక్షల మందితో ప్రదర్శన నిర్వహించనున్నామని అన్నారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, మండల కార్యదర్శి యామాల గోపాలరావు, నాయకులు గారపాటి అశోక్, కొండా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డేవిడ్‌రాజు తదితరులు సిపిఐలో చేరారు. సిపిఐ వైరా మండల కార్యదర్శిగా యామాల గోపాలరావు మరోమారు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ వైరా మండలంలో పార్టీ విస్తృతి కోసం పనిచేయనున్నామని అన్నారు. పార్టీ కార్యచరణను అమలు చేస్తామని గోపాలరావు తెలిపారు. మండల సహాయ కార్యదర్శిగా వెంకటనర్సింహారావు ఎన్నికయ్యారు.

**అమరుల ఆశయ సాధనకు పునరంకితమవుదాం: బాగం**

ప్రజల హక్కులు, స్వేఛ్ఛ, సంక్షేమం కోసం పోరాడిన అమరుల ఆశయ సాధనకు పునరంకితమవుదామని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. త్యాగాల బాటలో నడిచి పేదల పక్షాన పని చేసిన ఐలూరి శ్రీనివాసరెడ్డి ధన్యుడు అన్నారు. వైరాలోని మధిర రోడ్డులో ఐలూరి శ్రీనివాసరెడ్డి స్మారక స్థూపాన్ని పునర్ నిర్మించగా బుదవారం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ ఐలూరి శ్రీనివాసరెడ్డి కమ్యూనిస్టు పార్టీలో కరుడుగట్టిన కార్యకర్తలా పనిచేశారని యువజన ఉద్యమంలో కూడా మధిర డివిజన్ నాయకునిగా పనిచేశారని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటమే అమరులకు మనమిచ్చే ఘన నివాళి అని హేమంతరావు తెలిపారు. స్థూప ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, మండల కార్యదర్శి యామాల గోపాలరావు, మిట్టపల్లి రాఘవరావు, మూటా కొండవ, గారపాటి అశోక్, యాకూబ్‌అలి, అమరనేని పరశురాములు, రాజేష్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## విశ్రాంతి భవనం మంజూరి చేయడం హర్షనీయం

### రూ.3కోట్ల 35లక్షలు

*నెల్లికుదురు,జులై 9, ప్రభాతవార్త*



మండల కేంద్రం నెల్లికుదుకు రూ.3కోట్ల 35లక్షలతో విశ్రాంతి భవనం,షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణం చేయుటకుగాను మంజూరి చేయడం హర్షనీయమని డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,మండల యూత్ అద్యక్షులు మద్ది రాజేష్,నాయకులు ఆకుతోట సతీష్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....గత పదేండ్ల బిఆర్‌ఎస్ పాలనలో మండల కేంద్రంలో ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు.కాంగ్రెస్ పార్టీ పాలనలో అతికొద్ది సమయంలో నేడు రూ.3కోట్ల 35లక్షలతో విశ్రాంతి భవనంతోపాటు షాపింగ్ కాంప్లెక్సు మంజూరి ఇవ్వడం పట్ల సిఎం రేవంత్‌రెడ్డి,రాష్ట్ర రహాదారులు,భవనాల శాఖమాత్యులు కోమటి రెడ్డి,స్ధానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ మండల ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.రూ.3కోట్ల 35లక్షలను మంజూరి ఇచ్చిన రాష్ట్ర రహాదారులు,భవనాల శాఖమాత్యులు కోమటి రెడ్డికి పుష్పగుచ్చాన్ని అందచేసి,శాలువాతో సన్మానించినట్లు తెలిపారు.

## కార్మికులకు వ్యతిరేకమైన నల్ల చట్టాలు రద్దు చెయాలి

*ఇనుగుర్తి ప్రభాతవార్త జూలై 9*

కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం బడా పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్మికులను శ్రమ దోపిడీ గురిచేస్తూ వ్యాపార వర్గాలకు లాభాలు చేకూర్చే విధంగా వ్యవహరిస్తున్నారని సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ సెంటర్లో జిపి కార్మికుల మండల అధ్యక్షులు బొల్ల రాములు,స్వరూప ఆధ్వర్యంలో గంట పాటు రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా మండల కార్యదర్శి జల్లే జయరాజ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు కార్మికులకు కనీస వేతనాలు నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని చెప్పినా ప్రభుత్వాలు పెడచెవిన పెడుతూ కార్మికులకు నష్టం చేకూర్చే లేబర్ కోడలు వద్దు అని వివిధ రూపాల్లో ఆందోళన చేపట్టినా కూడా 8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ 288 జీవోను జారీ చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను విడనాడి కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26 వేల రూపాయలు ఇవ్వాలని కార్మికుల వ్యతిరేకమైన నల్ల చట్టాలు రద్దు చేయాలని లేనియెడల రాబోయే కాలంలో కార్మికులు సమరశీల పోరాటాలకు సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సోమరపు ఎల్లయ్య,కార్మికులు బూర యాకలక్ష్మి మ్మ,జి యాకమ్మ,టి సుగుణ, చందు, కొమురయ్య, శ్రీను, వీరన్న, సుజాత ,లక్ష్మి మ్మ, బుజ్జి, సునీత, పద్మజ,లలిత,లక్ష్మి మ్మ,సమ్మక్క,ఎండి హుస్సేన్, చందు,ఉమా పాల్గొన్నారు.



# గూడూరులో కార్మిక సంఘాల ర్యాలీ

*గూడూరు, జూలై 9, ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం అమలు చేయ తలపెట్టిన లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా వామపక్ష కార్మికసంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం గూడూరు మండలంలో కూడా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు సిఐటియు, ఎంసిపిఐయు, సిసిఐఎంఎల్ మాస్‌లైన్‌ల ఆధ్వర్యంలో పంచాయతి కార్మికులు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, కార్యకర్తలు మండల పరిషత్ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాల క్రితం కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు పరచి కొత్త చట్టాలను తెచ్చేందుకు చేస్తున్న ప్రయత్నం కారణంగా కార్మికుల హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని, చట్టాలను రక్షించుకునేందుకే




కార్మిక లోకం దేశ వ్యాప్త నిరసనలు చేపట్టిందన్నారు. లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీలు, సంఘాల నాయకులు నూకల ఉపేందర్, ఈసం రామయ్య, గుండగాని సత్తయ్య, బుచ్చిరామయ్య, ఎర్రబెల్లి రాజు, పెదకాసు కొమురమల్లు, సమ్మెట రాజమౌళి, పురుషోత్తం, తిరుపతమ్మ, రేణుక, బత్తుల వెంకటయ్య, మొహినొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా వల్ల లాభాలనేకం

*గూడూరు, జూలై 9, ప్రభాతవార్త*

బస్తాల్లో గుళికల రూపంలో వచ్చే యూరియా కన్నా ద్రావకం రూపంలో వచ్చే నానో యూరియా వాడకం వల్ల అనేక లాభాలున్నాయని గూడూరు వ్యవసాయాధికారి అబ్దుల్‌మాలిక్ అన్నారు. గూడూరులో బుధవారం నానో యూరియా ఉపయోగాలపై రైతులకు అవగాహన కలిగించారు. యూరియా బస్తాలను దుకాణం నుండి పొలం వరకు తీసుకు వెళ్లడం వల్ల కలిగే ప్రయాస నానోయూరియా వల్ల ఉండదని, 45 కిలోల యూరియాను అర లీటర్ బాటిల్‌లో పట్టేలా చేయడం వల్ల తేలిగ్గా పొలం వరకు తీసుకువెళ్లొచ్చన్నారు. అరలీటర్ నానో యూరియా బాటిల్‌లో 40 వేల పిపిఎంల నైట్రోజన్ ఉంటుందని, ఈ ద్రాకవాన్ని నీటిలో కలిపి పంటలపై పిచికారి చేస్తే సరిపోతుందని సూచించారు. ఇది అన్ని పంటలకు ఉపయోగపడుతుందని, సురక్షితమైన, పర్యావరణ అనుకూలమైన వ్యవసాయానికి సహకరిస్తుందని, పర్యావరణ కాలుష్య సమస్య నుండి విముక్తినిస్తుందని అన్నారు.



నానోయూరియా వాడకం వల్ల నాణ్యతతో కూడిన పంట ఉత్పత్తి పెరుగుదల ఉంటుందని తెలిపారు. నానో యూరియా పంటలకు వాడే విధానం, మోతాదుల గురించి కూడా వివరించారు. అయితే దీనిని ఉపయోగించే ముందు బాటిల్‌ను బాగా ఊపాలని, ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే దీనిని పిచికారి చేయాలని, తీవ్రమైన ఎండలో, బలంగా గాలులు వీచే సమయంలో ఉపయోగించవద్దన్నారు. నానో యూరియాను పిచికారి చేసేటప్పుడు రైతులు తమ భద్రత కొరకు ఫేస్ మాస్క్, చేతులకు గ్లౌజులు వాడాలని వ్యవసాయాధికారి తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి

*కొత్తగూడ 09 ప్రభాతవార్త*




మండల కేంద్రంలో భారత కార్మిక సంఘాల సమైక్య, ఐఎఫ్టియు, అంగన్వాడి, ఆశ వర్కర్స్, తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ సంఘం, అఖిల భారత రైతు సంఘం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఏఐఎఫ్టియు, టి యు సి ఐ, బిఆర్ఎస్, ఎమ్మార్పీఎస్, సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో చేసి తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ వర్కర్స్ సంఘం ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ వెంకన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు ఇ. శ్రీశైలం, ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి పసునూరి రాజమల్లు, ఏఐఎఫ్టియు, సిపిఐ ఎంఎల్, బుర్ర ఆనంద్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, టి యు సి ఐ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు పూనెం. ప్రభాకర్ లు పాల్గొని మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వానికి గురి చేసే లేబర్ కోర్సును ప్రతిఘటించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ స్కీమ్స్ వర్కర్ల క్రమబద్ధీకరణ కోసం ఉద్యమించాలని, కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇచ్చి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాన్ని వెంటనే ఆపాలని, 8 గంటల పని దినాన్ని పరిరక్షి ంచుకోవాలని, అసంఘటిత రంగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత పిఎఫ్, ఈఎస్ఐ పెన్షన్ తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని విద్యారంగ సమస్యలను పరిష్కరించి, దేశవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ వెంకన్న, మోటర్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు భూక్యరామ్ సింగ్, పి వై యల్ మండల కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్, అంగన్వాడి టీచర్, ఆయలు, సోమలక్ష్మి ్మ, సరిత, లక్ష్మి ్మ, తిరుపతమ్మ, శ్రీలత, యాకమ్మ, లక్ష్మి ్మ, సరోజన, వెంకటమ్మ, కొత్తగూడసర్కిల్ నుండి సమ్మక్క, స్వప్న, రేవతి, బుచ్చమ్మ, జయసుధ, రాధా, ఎం శ్రీలత, కే నాగమణి, కే విజయ, నీలమ్మ, శ్రీకాళ , కల్తి రమణయ్య, మల్లేష్, పూనం రవికుమార్, హైమద్ పాషా టిఆర్ఎస్ కొత్తగూడ మండల అధికార ప్రతినిధి భానోత్ నెహ్రూ , రవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

*కొత్తగూడ ఆగస్టు 09 ప్రభాతవార్త*

ఇందిరా మహిళా శక్తి పథకంతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఏపీఎం శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఇందిరా మహిళా శక్తి సంబరాలు మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. గత సంవత్సరంలో విజయాలు ఈ సంవత్సరం సాధించవలసిన విషయాల గురించి వివరించారు. మహిళా శక్తిలో భాగంగా సంఘంలో లేని వారిని గుర్తించి సంఘాలు ఏర్పాటు చేయడం, వికలాంగులను గుర్తించి వికలాంగుల సంఘాలు, వృద్ధులను గుర్తించి వృద్ధుల సంఘాలను ఏర్పాటు చేయడం, కిషోర బాలి కలను గుర్తించి బాలికల సంఘాలు ఏర్పాటు చేయడం, వడ్డీ లేని రుణాలు, మదర్ యూనిట్, ధాన్యం కొనుగోలు, పిండి గిర్ని, ఇటుకల తయారీ, యూనిఫాం కుట్టడం, గుప్పెడు బియ్యం, కిరాణం, పసుపు, మిర్చి పౌడర్ తయారిలలో గత సంవత్సరంలో సాధించిన విజయాలను వివరించారు. బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలను వృథా చేయకుండా వ్యాపారాలు చేసుకొని మంచి లాభాలు పొందాలన్నారు. ప్రతి మహిళ ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసు కుంటూ ఒక వ్యాపారవేత్త కావాలని, అన్ని రంగాల్లో రాణించి ప్రగతి పథంలో దూసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు, మహిళ సంఘాల అధ్యక్షులు సిఏలు మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా సీతక్క జన్మదిన వేడుకలు

*గంగారం జూలై09 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క జన్మదినం సందర్భంగా ములుగు లీల గార్డెన్లలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గంగారం మండలం నుండి మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి సువర్ణపక సరోజన జగ్గారావు, మాజీ జడ్పీటీసీ ఈసం రామ లు పాల్గొని సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛం అందించి సాలువతో సన్మానించారు, అనంతరం గంగారం కోమట్లాగూడెం, తో పాటు పలు గ్రామాలలో సీతక్క అభిమానులు కార్యకర్తలు నాయకులు కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసారు అనంతరం మండల ప్రజలు, సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు




# సీత్లా వేడుకల్లో పాల్గొన్న పిఎసిఎస్ చైర్మన్

*గూడూరు, జూలై 9, ప్రభాతవార్త*



మండలంలోని బొల్లెపెల్లి శివారు ధర్మానాయక్‌తండాలో నిర్వహించిన సీత్లా భవాని వేడుకల్లో గూడూరు పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి పాల్గొని దేవతలకు మొక్కుకున్నారు. దేవతల కొరకు గుగులోతు జమునాభాయి ఆధ్వర్యంలో రూ.10 వేలు వెచ్చించి నిర్మించిన గుడిని లింగారెడ్డి ప్రారంభించినట్లు ప్రధాన అర్చకుడిగా వ్యవహరించిన గుగులోతు కృష్ణనాయక్ తెలిపారు. బంజార సాంప్రదాయ రీతిలో సీత్లా పండుగను నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపినట్లు తెలిపారు. ఈ వేడుకల్లో చైర్మన్‌తో పాటు గ్రామ, తండ పెద్దలు పాల్గొన్నట్లు తెలిపారు.

# జిపి ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గం

*గూడూరు, జూలై 9, ప్రభాతవార్త*




గ్రామపంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గూడూరు మండలశాఖ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బత్తుల వెంకటయ్య, ఎండి మొహినొద్దీన్, ఉపాధ్యక్షుడిగా ఎర్రబోయిన ముత్తయ్య, సహాయ కార్యదర్శులుగా దార రాజశేఖర్, గౌని రాజు, బానోతు లాలు, పాశం విక్రం, గౌరవాధ్యక్షుడిగా ఎలిషాల సత్యనారాయణలను ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న మొహినొద్దీన్ ప్రకటించారు.

# కాంగ్రెస్ సభ విజయవంతం

*గూడూరు, జూలై 9, ప్రభాతవార్త*

మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలోని కేసముద్రం మండలంలో ఈనెల 8న నిర్వహించిన కాంగ్రెస్ సభ విజయవంతం కావడం పట్ల గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి హర్షం వ్యక్తం చేసారు. గూడూరులో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ సభకు భారీ సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్, కన్నబోయిన వెంకన్న, శివకృష్ణ, మల్లేష్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జెసి కార్యదర్శికి అభినందన

*గూడూరు, జూలై 9, ప్రభాతవార్త*



గ్రామపంచాయతి ఉద్యోగుల జెఎసి జిల్లా కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన మండలంలోని అయోధ్యాపురం పంచాయితి ఉద్యోగి కుడికాల గోపాల్‌ను అభినందిస్తూ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఈమేరకు బుధవారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తులసీరాం, గాదె ఆగారెడ్డి, నలమాస యాకయ్య, ముత్యం సుధాకర్, బొద్దుల కొమురయ్య పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బంగారు బాటలో నడుస్తుంది

**-ఉపముఖ్యమంత్రి జిల్లా పర్యటన సక్సెస్**

**-రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే హవా**

**-ఎంపి, ఎమ్మెల్యేలు బలరాంనాయక్, మురళినాయక్**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌లు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జిల్లా పర్యటన విజయవంతం అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చూసి రాష్ట్ర అధినాయకత్వం జిల్లాకు వచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సుమారు 8వేల మంది స్వచ్ఛందంగా ఎవరికి వారు తరలివచ్చి రాష్ట్ర అధినాయకత్వానికి ఘన స్వాగతం పలికి సభ విజయవంతానికి కృషిచేశారన్నారు. ప్రజలు భారీగా తరలిరావడాన్ని చూస్తుంటే రాబోయే



స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు నల్లేరుమీద నడక లాంటిదేనన్నారు. మహబూబాబాద్ జిల్లాకేంద్రం చుట్టూ రింగ్‌రోడ్డు ఏర్పాటుకై ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదినే వేతనాలు ఇవ్వడం, గత ప్రభుత్వం వారికి ఇవ్వాల్సి న పెండింగ్ డిఏలును కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే రెండు డిఏలు మంజూరు చేసిందన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇల్లు అధనంగా మరో వెయ్యి అడగగా వెంటనే స్పందించి మంజూరు చేశారని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. 800కోట్లతో జిల్లాలో గిరిజన యూనివర్సిటీకి ప్రతిపాదనలు పంపడం జరిగిదంన్నారు. కేసముద్రం మండలానికి సైడ్‌డ్రేనేజి, సెంట్రల్ లైటింగ్‌కు, షెడ్ల నిర్మాణానికి 1300కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. జిల్లాలోని కేసముద్రం, నెల్లికుదురు, మహబూబాబాద్ పట్టణాలకు 285కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజికై ప్రతిపాదనలు పంపించామన్నారు. మున్సిపాలిటి పరిధిలోని అనంతారంలో 9ఎకరాల్లో స్మృతి వనం అభివృద్ధికై రూ.10కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో హైటెన్షన్ వైర్లు ఉండడంతో వాటిని మార్చడానికి మూడున్నర కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. బతుకమ్మ ఘాట్ నిజాం చెరువు వద్ద అభివృద్ధి పనులకై 5కోట్లకు ప్రతిపాదనలు పంపామన్నారు. నెల్లికుదురులో యంగ్‌ఇండియాకై అడ్వాన్స్ డిగ్రీ కళాశాలకై రూ.10కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. మొత్తంగా మహబూబాబాద్ నియోజకవర్గానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రూ.400కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారన్నారు. ఈ సమావేశంలో జిల్లా డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏబీవీపీ జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 9 ప్రభాతవార్త :*

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో 77వ జాతీయ విద్యార్థి దినోత్సవం, ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మెయిన్ గేట్ దగ్గర బుధవారం జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ అగపాటి రాజుకుమార్, స్టేట్ అల్ యూనివర్సిటీస్ కో కన్వీనర్ చెట్ల సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే విద్యార్థుల కోసం జాతీయవాదం కోసం పనిచేస్తున్న ఏకైక అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ అని, దేశంలోని విద్యార్థుల్లో జాతీయ భావాలు నింపడమే కాదు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశంలో ఉన్న విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ విద్యార్థుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న ఏకైక సంస్థ ఏబీవీపీ అన్నారు. జులై 9, 1949 ఢిల్లీ యూనివర్సిటీలో నలుగురు విద్యార్థులు ఒక ప్రొఫెసర్ తో ప్రారంభమైన విద్యార్థి పరిషత్ నేడు 56 లక్షల మెంబర్షిప్ తో ప్రపంచంలోనే



అతిపెద్ద విద్యార్థి సంఘంగా కొనసాగుతుంది. జాతీయజెండా కోసం, ఈ దేశం కోసం ఎంతో మంది ఏబీవీపీ కార్యకర్తలు ప్రాణ త్యాగం చేశారని పేర్కొన్నారు. దేశం కోసం ధర్మం సమాజ హితంకోసం ఎబివిపి ఎన్నో ఉద్యమాలకు శ్రీకారం చుట్టిందని తెలిపారన్నారు. జాతీయస్థాయి నుండి గ్రామీణ స్థాయి వరకు ఎక్కడ ఏ సమస్య ఉన్న అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ ముందు వరుసలో ఉండి పోరాడుతుందని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో కూడా నా రక్తం నా తెలంగాణ అనే పేరుతో 20వేల యూనిట్ల రక్తదానం చేసి ఉద్యమానికి ఊపిరి పోసిందని అలాగే తెలంగాణ రణభేరి పేరు మీద విద్యార్థులందర్ని తెలంగాణ రాష్ట్రం కోసం ఏకం చేసిందని అన్నారు.వివేకానందుని మాట ఏబీవీపీ బాట అనే నినాదంతో విద్యార్థులని సత్ప్రవర్తన కలిగిన దేశభక్తులుగా తీర్చిదిద్దితున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అని అన్నారు. స్వామి వివేకానంద, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, భగత్ సింగ్ కలలుగన్న ఆశయాల కోసం ఏబీవీపీ పని చేస్తుందని అన్నారు. ఈదేశంకోసం జాతీయత కోసం పోరాడిన భరతమాత బిడ్డలని ఏబీవీపీ ఎప్పుడు స్మరించుకొని వారి స్ఫూర్తితో విద్యార్థుల్లో దేశభక్తి జాతీయభావన నింపడానికి ఏబీవీపీ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కేయూ అధ్యక్షుడు మేరుగు సాయి, ఇంచార్జీ డాక్టర్ నిమ్మల రాజేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉబ్బటి హరికృష్ణ, సెక్రటరీ శివ పూర్వ అధ్యక్షులు గట్టు ప్రశాంత్, సరయు, పూర్వ నాయకులు ఎర్రగొల్ల శివాజీ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. బుధవారం ఇప్పగూడెం జడ్పీసెకండరీ పాఠశాలను సందర్శించి 9,10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు.యూనిఫామ్స్, నోట్‌బుక్స్ అందరికీ వచ్చాయా, భోజనం బాగుంటుందా, చదువు ఎలాఉంది అని విద్యార్థులతో ముచ్చటించారు.సబ్జెక్టులన్నీ అర్థమవుతున్నాయా, ఎవరెవరికి ఏ సబ్జెక్టులు కష్టంగా ఉన్నాయి, కెరియర్‌లో ఎవరెవరు ఏమేం కావాలి అనుకుంటున్నారో ఒక్కొక్క విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు.కష్టంగా ఉన్న సబ్జెక్టుల మీద ఎక్కువ శ్రద్ధ పెట్టాలని, ఎక్కువ రీడింగ్ ప్రాక్టీస్



ఉండాలని విద్యార్థులకు ఎప్పటికప్పుడు స్లిప్‌టెస్ట్‌లు పెట్టాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు.వంటగదిని పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు శుభ్రంగా పెట్టాలని దోమలు, ఈగలు రాకుండా శానిటేషన్ పక్కగా ఉండాలని, బియ్యం, కూరగాయలను బాగా కడగాలని,వంట తీరు పరిశుభ్రంగా ఉండాలన్నారు. ప్రధానోపాధ్యాయులు రఘుజి, ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# టీబీ కేసులను గుర్తించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



స్టేషన్‌ఘన్పూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలోని ప్రాథమిక వైద్యరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆకస్మికంగా తనిఖీ చేశారు. టిబిముక్త్ భారత్ అభయాన్ కార్యక్రమం వందరోజుల కార్యక్రమం అమలుతీరును పరిశీలించారు.ముందుగా ఓపి రిజిస్టర్‌ని పరిశీలిస్తూ ప్రతిరోజు ఎంతమంది వస్తారని కలెక్టర్ ప్రశ్నించగా డాక్టర్ ప్రణీత వివరిస్తూ సుమారు 50మంది వైద్యం పొందుతున్నట్లు తెలియజేశారు. అలాగే ఓపికి వచ్చిన వారిలో 7గురిని అనుమానితులను ఎక్రే కొరకు పంపినట్లు తెలిపారు. ఈనెల 10వతేదీ నుండి 14వ తేదీవరకు ఇప్పగూడెం, కోమటిగూడెం, నమిలిగొండ సముద్రాల గ్రామాలలో క్యాంపులను నిర్వహించి టి.బి. అనుమానితులను గుర్తిస్తామన్నారు. కాన్పులపై కలెక్టర్ ఈడిడి క్యాలెండర్ పరిశీలించి వివరాలు కోరగా 6గురిని ప్రసవాల కొరకు ఎంసిహెచ్ కు పంపడం జరిగిందన్నారు. ఫార్మాసిని సందర్శించి మందులు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎన్‌సిడిలో ఉన్నవారికి మందులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. టీబి రహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రణీత పీ.హెచ్. ఎన్.రమణ, ఫార్మసిస్ట్ ప్రపుల్ల ల్యాబ్ టెక్నీషియన్ మహేష్ ఎంపీహెచ్ఎస్ పర్వీన్ సుల్తానా పాల్గొన్నారు.

# లక్ష్యానికి చేరువగా ఇంకుడు గుంతల నిర్మాణాలు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, జూలై 9 ప్రభాతవార్త :*

ప్రతీ నీటిబొట్టు వృధాగా పోకుండా భద్రంగా ఉండేలా అలాగే భూగర్భ జలాలను సంరక్షించాలన్న సంకల్పానికి అనుగుణంగా జిల్లా అధికారులు విశేషంగా కృషి చేశారని కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు.క్యాంప్‌ఆఫీస్ ఆవరణలో బుధవారం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ ఇంకుడు గుంతను నిర్మించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లా మన నీరులో భాగంగా జిల్లాలో 5వేల నిర్మాణాలను లక్ష్యంగా పెట్టుకున్నామని, దీనికి వివిధశాఖల అధికారులు కృతనిశ్చయంతో పనిచేశారన్నారు. ప్రారంభించిన కొన్ని రోజుల్లోనే 3620నిర్మాణాలను పూర్తి చేయడం అభినందనీయమన్నారు.చాలా శ్రమించి గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న రాళ్లను, సిమెంట్ దిబ్బలను సేకరించి ఇంకుడు గుంతలను నిర్మించడం పూర్తి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్క శాఖ అధికారులను, వారి సిబ్బందిని అభినందిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు.ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వర్షపునీరు వృధాగా పోకుండా భూమిలోకి ఇంకెలా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించుకోవాలన్నారు. అధికారులు ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే వివిధ సంక్షేమ పథకాల జిల్లాను ముందంజలో నడిపేందుకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ వసంత, ఇంచార్జ్ కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, అదనపు డిఆర్‌డిఏలు, డీపీఎంలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

